# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 229 | శుక్రవారం 10-01-2025 | పేజీలు : 12 | వెల-6


తిరుపతి ఘటనలో ఇద్దరు అధికారులను

## సస్పెండ్ చేసిన సీఎం

డీఎస్పీ రమణకుమార్, గోశాల డైరెక్టర్ హరనాథ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు







## తిరుపతిలో విషాదం

### టోకెన్ జారీ కేంద్రాల వద్ద ఆరుగురి మృతి

### క్షతగాత్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న సీఎం చంద్రబాబు

తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాటలో ఆరుగురు మ ృతి చెందగా, 40 మంది వరకు భక్తులు గాయపడడం తెలిసిందే. క్షత గాత్రులకు తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇవాళ తిరుపతి వచ్చిన సీఎం చంద్రబాబు స్విమ్స్ ఆసుపత్రికి వద్దకు చేరుకుని, అక్కడ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారిని అడిగి తొక్కిసలాట వివరాలు తెలుసుకున్నారు. గాయాలతో బాధపడుతున్న ఆ భక్తులకు చంద్రబాబు ధైర్యం చెప్పారు. భక్తులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం చంద్రబాబు స్విమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, బాధితులకు అందుతున్న చికిత్స వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా చంద్రబాబు వెంట రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి తదితరులు ఉన్నారు

తిరుపతి ఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు

## తిరుపతి మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల సాయం...




### కాంట్రాక్టు ఉద్యోగాలు సీఎం చంద్రబాబు

తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడం తెలిసిందే. నేడు తిరుపతి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులపై నిప్పులు చెరిగారు. ఘటన స్థలిని స్వయంగా పరిశీలించిన ఆయన, ఆసుపత్రిలో క్షతగాత్రులను ఓదార్చారు. ఈ ఘటనలో ఇద్దరు ఉన్నతాధికారులను సస్పెండ్ చేసిన చంద్రబాబు... మరో ముగ్గురు అధికారులపై బదిలీ వేటు వేశారు.

తిరుపతి ఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు

### అధికారులను తిట్టి చంద్రబాబు సాధించిందేముంది?




చంద్రబాబు వైఫల్యం వల్లే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారన్న అంబటి

టీటీడీ ఈవో, జేఈవోలకు టీడీపీకి సేవ చేయడమే ముఖ్యమని విమర్శ

పవన్ ఇంతవరకు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న

2లో

చంద్రబాబు వైఫల్యం వల్లే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారన్న అంబటి టీటీడీ ఈవో, జేఈవోలకు టీడీపీకి సేవ చేయడమే ముఖ్యమని విమర్శ పవన్ ఇంతవరకు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న

తిరుపతి ఛీఫ్ బ్యూరో పల్లె వెలుగు

### లండన్ కు వెళ్లేందుకు

## జగన్ కు సీబీఐ కోర్టు అనుమతి



2లో

లండన్ లో చదువుకుంటున్న జగన్ కుమార్తెలు

కుమార్తె గ్రాడ్యుయేషన్ డేకు హాజరవుతున్న జగన్

ఈ నెల 11 నుంచి 30 వరకు లండన్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు నుమతి

### తిరుపతిలో తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన పవన్ కల్యాణ్

తిరుపతిలో నిన్న రాత్రి తొక్కిసలాట ఆరుగురు భక్తుల మృతి

రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగా బైరాగిపట్టెడ వెళ్లిన పవన్

అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న వైనం

విజయవాడ నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... నేరుగా తిరుపతి బైరాగిపట్టెడలోని పద్మావతి పార్కు వద్దకు చేరుకున్నారు. తిరుపతిలో నిన్న రాత్రి పద్మావతి పార్కు వద్ద ఉన్న వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట జరిగి పలువురు భక్తులు మ ృతి చెందడం తెలిసిందే.

2లో



# ముగిసిన ఏసీబీ విచారణ

### ఇది ఒక చెత్త కేసు అని చెప్పానన్న కేటీఆర్

ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో కేటీఆర్ పై ఆరోపణలు

నేడు ఏసీబీ ముందు విచారణకు హాజరైన కేటీఆర్

దాదాపు ఆరున్నర గంటల పాటు విచారణ

అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్

కొత్త ప్రశ్నలేమీ అడగలేదని వెల్లడి

ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని స్పష్టీకరణ

2లో

ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ అగ్రనేత కేటీఆర్ నేడు ఏసీబీ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ విచారణ కొద్దిసేపటి కిందట ముగిసింది. ఏసీబీ అధికారులు దాదాపు ఆరున్నర గంటల పాటు కేటీఆర్ ను ప్రశ్నించారు. కేటీఆర్ పై విచారణను ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రితిరాజ్ పర్యవేక్షించారు. విచారణ సందర్భంగా, కేటీఆర్ ను ఏసీబీ డీఎస్పీ మాజిద్ ఖాన్ ప్రశ్నించారు.

హైద్రాబాద్ ప్రతినిధి పల్లె వెలుగు



ఇది ప్రభుత్వం చేసిన తప్పు... ఒక్కొక్కరికి రూ.50 లక్షలు ఇవ్వండి: జగన్ డిమాండ్

2లో



# సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒకరూ కృషి చేయాలని






**లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు. పిసి పీఎన్డిటీ పై.. డీ.ఎల్.ఏ.సి (డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైసరీ కమిటీ), డీఎల్ ఎంఎంఏఏ కమిటీ (డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రప్రియేట్ అథారిటీ) ల సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి.**

**కడప, చీఫ్ బ్యూరో జనవరి,9 పల్లె వెలుగు**
లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే.. కఠిన చర్యలు తీసుకుంటాం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

గురువారం స్థానిక కలెక్టరేట్ జిల్లా వైద్య, పి జి ఆర్ ఎస్ సమావేశ హాలులో ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. డిఎంహెచ్ఓ డా.నాగరాజు అధ్యక్షతన పిసి పీఎన్డిటీ (గరస్థ శిశు లింగ నిర్ధారణ, మాతా శిశు మరణాల నిర్మూలన) పై.. సంబంధిత అధికారులతో డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైసరీ కమిటీ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. ఆడబిడ్డను రక్షించుకోవాలంటే ఎక్కడా కూడా లింగనిర్ధారణ పరీక్షలు జరగకుండా చేయాలన్నారు. గర్భస్రావాలు జరగకుండా ఆపాలని, అందుకోసం ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా.. అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలన్నారు. గరస్థ శిశు మరణాలను అరికట్టడం ద్వారా.. లింగ నిష్పత్తిలో అసమానతను తొలగించడంతో పాటు సమాజంలో స్త్రీ నిష్పత్తి పెంపుదల సాధ్యమవుతుందన్నారు. భ్రూణ హత్యల నివారణ కోసం.. పోలీసు శాఖ వారి సహకారం కూడా తీసుకోవాలన్నారు. కర పత్రాలు, గోడపత్రాల ద్వారా భ్రూణ హత్యలపై... వైద్య ఆరోగ్య శాఖ మరియు ఐసిడిఎస్, విద్యా శాఖలు సంయుక్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. అలాగే మాతాశిశు మరణాలు అంశంపై కూడా ఆయన పలు సూచనలు జారీ చేశారు. అంతే కాకుండా... బాల్య వివాహాలు, మహిళా వివక్షత వంటి అంశాలపై.. కిశోరీ బాలబాలికలకు కళజాత బృందాల ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రత్యేకించి దళిత, ముస్లిం మైనారిటీ వర్గాలు ఉన్న ప్రాంతాల్లో.. ఈ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ సెక్రెటరీ, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫకురుద్దీన్, డిటిసి డిఎస్పి షేక్ అబ్దుల్ కకరీ, డీఎంహెచ్వో డాక్టర్ కే నాగరాజు పిసి పీఎన్డిటీ సభ్యులు రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, జడ్పీ సీఈవో ఓబులమ్మ, డీఈవో మీనాక్షి సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు





## తిరుపతిలో తొక్కిసలాట ప్రాంతాన్ని పరిశీలించిన పవన్ కల్యాణ్

ఈ నేపథ్యంలో... పవన్ కల్యాణ్ తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డీఎస్పీ చెంచుబాబులతో మాట్లాడారు. పవన్ కాసేపట్లో తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించనున్నారు.

## ముగిసిన ఏసీబీ విచారణ... ఇది ఒక చెత్త కేసు అని చెప్పానన్న కేటీఆర్

విచారణ అనంతరం ఏసీబీ కార్యాలయం నుంచి బయటికి వచ్చిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఏసీబీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పానని వెల్లడించారు. ఏసీబీ అధికారులకు విచారణలో సహకరించానని తెలిపారు.

ఇది ఒక చెత్త కేసు అని, రాజకీయ కక్షపూరిత కేసు అని విచారణ అధికారులకు చెప్పానని వెల్లడించారు. ఇటువంటి అసంబద్ధమైన కేసులో ఎందుకు విచారణ జరుపుతున్నారని అడిగానని కేటీఆర్ వివరించారు.

ఏసీబీ అధికారులు కొత్త ప్రశ్నలేమీ అడగలేదని, వారడిగిన ప్రశ్నలకు నాకున్న అవగాహన మేరకు జవాబులు ఇచ్చాను అని తెలిపారు. మళ్లీ ఎప్పుడు పిలిచినా, ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తానని చెప్పానని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణలపై కేటీఆర్ పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఏసీబీతో పాటు ఈడీ కూడా దర్యాప్తు చేస్తోంది.

### తిరుపతి ఘటనలో ఇద్దరు అధికారులను

## సస్పెండ్ చేసిన సీఎం

తిరుపతి తొక్కిసలాట ఘటనపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, ఆసుపత్రిలో క్షతగాత్రులతో మాట్లాడిన అనంతరం సీఎం చంద్రబాబు కీలక నిర?యాలు తీసుకున్నారు. తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించారు. తొక్కిసలాట ఘటనకు బాధ్యులుగా ఇద్దరు ఉన్నతాధికారులను సస్పెండ్ చేశారు. డీఎస్పీ రమణకుమార్, గోశాల డైరెక్టర్ హరనాథరెడ్డిలను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ ఘటనకు సంబంధించి మరో ముగ్గురు అధికారులపై బదిలీ వేటు వేశారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ జేఈఓ, టీటీడీ సీఎస్ఓ శ్రీధర్ గౌతమిలను బదిలీ చేశారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు తమ నిర?యాలు వెల్లడించారు.

### లండన్ కు వెళ్లేందుకు

## జగన్ కు సీబీఐ కోర్టు అనుమతి

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విదేశీ పర్యటనకు అడ్డంకులు తొలగిపోయాయి. ఆయన లండన్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతించింది. ఈ నెల 11 నుంచి 30వ తేదీ వరకు లండన్ కు వెళ్లేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జగన్ కుమార్తెలు లండన్ లో చదువుకుంటున్న సంగతి తెలిసిందే. తన కుమార్తె గ్రాడ్యుయేషన్ డే కోసం లండన్ వెళ్లేందుకు అనుమతించాలని సీబీఐ కోర్టును జగన్ కోరారు. ఆయన విన్నపం పట్ల సానుకూలంగా స్పందించిన కోర్టు 20 రోజుల పాటు లండన్ వెళ్లేందుకు అనుమతించింది. మరోవైపు, నిన్న హైకోర్టులో జగన్ కు ఊరట లభించింది. జగన్ పాస్ పోర్ట్ పొందేందుకు హైకోర్టు ఎన్వోసీ (నిరభ్యంతర పత్రం) జారీ చేసింది. ఐదేళ్ల కాలపరిమితితో జగన్ కు పాస్ పోర్ట్ ఇవ్వాలని సంబంధిత అథారిటీని ఆదేశించింది. ఎన్వోసీ కోసం జగన్ వేసిన పిటిషన్ ను కొట్టేస్తూ విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది

## అధికారులను తిట్టి చంద్రబాబు సాధించిందేముంది?

ముఖ్యమంత్రి చంద్రబాబు వైఫల్యం వల్లే తిరుపతి ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అధికారులను తిట్టి తన పనైపోయిందని చంద్రబాబు భావిస్తున్నారని... అధికారులపై కోపం చూపించి ఆయన సాధించింది ఏముందని ప్రశ్నించారు. నిర్లక్ష్యం ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు సంభవిస్తాయని అన్నారు. పవిత్రమైన ఏడు కొండలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని అంబటి చెప్పారు. తిరుమల చరిత్రలో ఎన్నడూ లేని ఘోర ప్రమాదం ఇదని అన్నారు. టీటీడీ ఈవో, జేఈవోలే ఈ ప్రమాదానికి కారణమని... వారికి టీటీడీకి సేవ చేయాలన్న దృక్పథం కన్నా టీడీపీకి సేవ చేయాలనే తపన ఎక్కువని చెప్పారు. గతంలో జగన్ తిరుమలకు వస్తానంటే పెద్దపెద్ద బోర్డులు పెట్టారని మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని కాపాడే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇంతవరకు ఏం మాట్లాడలేదని సెటైర్లు వేశారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటేనే మృతుల ఆత్మలు శాంతిస్తాయని చెప్పారు

## పవన్ మాట్లాడుతుండగా జగన్ వచ్చాడు...




ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిరుపతిలో ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతున్న సమయంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. పవన్ ప్రసంగిస్తున్న సమయంలో ఆసుపత్రిలో ఒక్కసారిగా కోలాహలం నెలకొంది. ఈలలు, కేకలతో ఆసుపత్రి ప్రాంగణం మార్మోగిపోయింది.

దాంతో పవన్ ప్రసంగం ఆపి పక్కనే ఉన్న జనసేన నేతను ఏంటది అని అడిగారు. దాంతో ఆ నేత... జగన్ మోహన్ రెడ్డి వచ్చారు సార్ అని బదులిచ్చారు. అనంతరం పవన్ తన ప్రసంగం కొనసాగించారు. ఇవాళ జగన్ కూడా స్విమ్స్ లో తొక్కిసలాట బాధితులను పరామర్శించడం తెలిసిందే

## తిరుపతి స్విమ్స్ లో చికిత్స పొందుతున్న తొక్కిసలాట బాధితులకు సీఎం పరామర్శ





ఈ సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించిన చంద్రబాబు... కీలక నిర?యాలు ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున టీటీడీ ద్వారా ఆర్థికసాయం అందిస్తామని ప్రకటించారు. ఆరుగురు మృతుల కుటుంబాల్లో ఒకరికి చొప్పున కాంట్రాక్టు ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ఇద్దరికి రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం చేస్తామని చెప్పారు. వారి ఆరోగ్యం మెరుగయ్యే వరకు వైద్య ఖర్చులు భరిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గాయపడిన మరో 33 మందికి రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ ఘటనలో గాయపడిన 35 మందికి తిరుమలలో శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షతగాత్రులను వారి స్వస్థలాలకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

తిరుపతిలో టికెట్లు ఇవ్వడం గతంలో లేని సంప్రదాయం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. భక్తులు తిరుమలలో క్యూలైన్లలో ఉంటే దైవ చింతనలో గడుపుతారని వివరించారు. వైకుంఠ ద్వార దర్శనాన్ని 10 రోజులకు పెంచారని, ఎందుకు పెంచారో తెలియదని అన్నారు. ఏదేమైనా, మొదటి నుంచి ఉన్న సంప్రదాయాలు మార్చడం మంచిదికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ పద్ధతులు ఉండాలని అభిలషించారు. రాష్ట్రంలోని ఏ ఆలయంలోనూ అపచారం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తిరుమల వెంకటేశ్వరస్వామి అంటే ప్రజల్లో భక్తి రోజురోజుకు పెరిగిపోతుందని అన్నారు. పవిత్ర పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకోవాలన్న భావన ప్రజల్లో అంతకంతకు పెరుగుతోందని తెలిపారు. పవిత్ర దినాల్లో దర్శనాలు సాఫీగా చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని చంద్రబాబు స్పష్టం చేశారు.

గత నాలుగైదేళ్లుగా జరిగిన విషయాలన్నింటినీ ఒక్కొక్కటిగా చక్కదిద్దుకుంటూ వస్తున్నామని... ప్రసాదాలు, అన్నదానం, కాటేజీలు... ఇలా అనేక అంశాలను సరిచేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ పరంగా, అధికారుల పరంగా సామర్థ్యాలు పెంచుకోవాల్సి వస్తే, పెంచుకుంటామని అన్నారు. ఈవో శ్యామలరావుకో, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికో దీన్ని ఆపాదించలేమని, వాళ్లు ఎగ్జిక్యూటివ్ లుగా, ఈయన చైర్మన్ గా వచ్చారు అని వివరించారు. వాళ్లు వేరే వ్యవస్థల నుంచి ఇక్కడికొచ్చారని, వాళ్లు ఇంతకుముందు ఇలాంటి జాబ్ లు చేయలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అయితే టీటీడీకి విభిన్నమైన కోణాలు ఉన్నాయని... ప్రజల మనోభావాలు, ఇతర సెంటిమెంట్లు ఉన్నాయని, ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని పనిచేయాల్సి ఉంటుందని అభిప్రాయపడ్డారు

### ఇది ప్రభుత్వం చేసిన తప్పు... ఒక్కొక్కరికి రూ.50 లక్షలు ఇవ్వండి: జగన్ డిమాండ్

**తిరుపతిలో తొక్కిసలాట**

**స్విమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన జగన్**

**ఈ ఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకోవాలని డిమాండ్**

తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద నిన్న రాత్రి జరిగిన తొక్కిసలాటలో గాయపడిన వారిని వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. తొక్కిసలాట ఘటనలో గాయపడిన వారికి తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. జగన్ స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులతో మాట్లాడారు. ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చికిత్స తీరుతెన్నులపై ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇది ప్రభుత్వం చేసిన తప్పు అని, ప్రభుత్వ తప్పిదం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని విమర్శించారు. ఈ ఘటనకు ప్రభుత్వం పూర్తిగా బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఇప్పుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు ప్రభుత్వం కారణంగానే గాయాలపాలయ్యారు కాబట్టి, వారందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని అన్నారు. వారు కోలుకున్నాక ఇంటికి పంపించేటప్పుడు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇచ్చి పంపించాలని జగన్ పేర్కొన్నారు

# పోక్సో కేసులో ముద్దాయికి మూడేళ్లు జైలు శిక్ష, రూ. 20 వేలు జరిమాన.

**కర్నూలు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు తీర్పు వెలువరింపు.**

**గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం . ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టిన ...**

**జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్**

**కర్నూలు పల్లె వెలుగు**...కర్నూలు పట్టణం లోని బుధవార పేటలో గౌండ( బేల్ దార్) గా బొగ్గుల రాజేష్ ( 30. సం.రాలు) పని చేస్తున్నాడు .

కర్నూలు , బుధవార పేటలో 10 సం.రాల ఓ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, అసభ్యకర ఫోటోలు చూపిస్తూ, మాట్లాడటంతో పాటు లైంగికంగా బలవంతం చేశాడు.

సదరు బాలిక తల్లి యశోధ ఫిర్యాదు మేరకు 2021 జూన్ 23 వ తేదీన కర్నూలు మూడవ పట్టణ పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 372 / 2021 %బ/o 12 శీట% పోక్సో యాక్ట్ ( %వాజ చీశీ : 50 / 2021 వాఖీ వ్రాజూవా ాబాజు%) నమోదు చేశారు. అప్పటి కర్నూలు మూడవ పట్టణ ఎస్సై రెహమతుల్లా , మహిళా పియస్ ఎస్సై కొండయ్య లు దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి భూపాల్ రెడ్డి నిందితుడు బొగ్గుల రాజేష్ కు మూడేళ్ళ జైలు శిక్ష, రూ. 20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. స్పెషల్ పి.పిలు వెంకటేశ్వర్రెడ్డి , ప్రతాప్ రెడ్డి, దర్యాప్తు అధికారులు కర్నూలు త్రీ టౌన్ కు చెందిన ఎస్సై రెహమతుల్లా, మహిళా పియస్ ఎస్సై కొండయ్య, కర్నూలు త్రీ టౌన్ కోర్టు కానిస్టేబుల్స్ జాన్సన్ ఇమ్మానుయేల్ ,కిశోర్ లను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అభినందించారు.



# మహా మహిమాన్వితులు శ్రీ మద్దులేటి స్వామి.





**భక్తుల కోర్కెల మేరకు సాల వృక్ష-మద్దులేరు నివాసి రమా సహిత మద్దులేటీ స్వామి**

**శ్రీ మద్దులేటీ స్వామి సంగ్రహ చరిత్ర.**

**శ్రీ మద్దు లేటీ నర సింహ స్వామి**

**మొదటగా శ్రీ కదిరి నరసింహ స్వామి.**

**బేతంచెర్ల జనవరి 9( పల్లె వెలుగు** ప్రక ృతి సిద్ధంగాఉన్న కొండ కోనల నడుమ,గలగల పారే సెలయేరు ప్రక్కన వెలసిన,శ్రీ మద్దులేటి నరసింహస్వామి దేవస్థానము, ప్రముఖ వైష?వ క్షేత్రంగా లక్షలాది మంది ప్రజలకు ఆరాధ్య దైవముగా విరాజిల్లుతున్నది. ఈ దేవస్థానం చరిత్ర లోకి వెళితే,ఒక నొక రోజు శ్రీ నరసింహ స్వామి, అమ్మవార్లు ఇరువురు ఆనంద సమయంలో పాచికలు ఆడుతుండగా, శ్రీ స్వామి వారిపై అమ్మవారు విజయం సాధించగా, అమ్మవారు గర్వముతో శ్రీ స్వామివారిని హేళనతో చూడగా, అందుకు శ్రీ స్వామి వారు ఆ అవమానం భరించలేక అలిగి, ఒక మంచి ప్రశాంత పుణ్యస్థలిలో నివాసము ఏర్పరచు కొనవలెనని నిర?యించుకొని, ఎర్రమల,నల్లమల కొండలు సంచరించి, చివరకు యాగంటి క్షేత్రమునకు వచ్చి, శ్రీ ఉమా మహేశ్వర స్వామిని సంప్రదించి,అయ్యా! నేను శ్రీ నరసింహస్వామి వారిగా, ఈ ఎర్రమల కొండలలో వర పాలకుడిగా, భక్తుల కోర్కెలు నెర వేర్చుటకు స్థిర నివాసము ఏర్పరు చుకొన దలిచినాను. కావున నాకు ప్రశాంతమైన ప్రదేశమును చూ పించమని కోరగా,అంతట యాగంటి శ్రీ ఉమామహేశ్వరుడు ఎంతో సంతోషించి, ప్రక ృతి రమణీయ శోభతో, అలరారు, ప్రశాంత వాతావరణము గల, మద్దు లేరు వాగును చూపించి,తన స్వస్థలమునకు వెళ్లిపోయారు. అంతట శ్రీ నరసింహస్వామి వారుఈ ప్రాంతము నందు నివాసం ఉండుటకు, సంతసించి తనను గుర్తింపు కొరకు, మద్దులేరుకు 3 కిలోమీటర్ల దూరంలో గల,మోక్ష పట్టణము పాలించే రాజ కన్నప్ప దొరకు శనివారం రోజున భటులతో వేటకు వెళ్లిన సమయము నందు,శ్రీ స్వామి వారు,తళ తళ మెరుస్తూ ఒక బంగారు ఉడుముఆకారంలో కనిపించాడు. అంతట ఆరాజు భటులతో ఉడుమును పట్టుకొననుటకు ఎంత ప్రయత్నించినను సాధ్యపడక పోవడం వలన, వెను తిరుగు సమయము నందు, ఆ ఉడుము కోమలి అనే పుట్టలోనికి ప్రవేశించినది. అప్పుడు రాజు భటులతో ఆ పుట్టను ఎలాగైనా తవ్వి, ఆ ఉడుమును పట్టుకోవలసిందిగా ఆజ్ఞాపించాడు. అంతట భటులు పుట్టను ఎంతగా తవ్వినప్పటికీ,ఉడుము మాత్రము దొరకక పోవడంతో నిరుత్సాహంతో వెను తిరిగిపోయారు. అదే రోజు రాత్రి కన్నప్ప దొర రాజుకు, శ్రీ నరసింహ స్వామికలలో కన పడి, ఓ రాజా! నేను నరసింహ స్వామిని, ఈ ప్రాంతంలో ఉండదలచినానని, నీకు ఉదయము బంగారు ఉడుము ఆకారంలో కనిపించి, పుట్టులోకి వెళ్లిపోయాను. కావున నాకు, నిత్య పూజలు అర్చకులచే జరిగే విధంగా చూడవలసినదిగా కోరుతూ, పుట్ట దగ్గరకు మీరువచ్చి పూజించిన యెడల 10 సంవత్సరముల బాలూడిగా దర్శనం ఇస్తానని శ్రీ స్వామి వారు తెలిపారు. అందుకు రాజు మోక్ష పురి నగరంలో, ప్రచారం నిర్వహించి, మంగళ వాయిద్యాలతో, పుర ప్రజలతో పుట్ట ప్రాంతం నకు వెళ్లి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించగా శ్రీ స్వామి వారు బాలుడి రూపంలో దర్శనమిచ్చి మద్దులేరు వాగు ప్రక్కన శిలారూపంలో వెలసి ఉన్నాడు. అప్పటి నుండీయు మద్దులేరు వాగు ప్రక్కన,మద్ది వ ృక్షముల నడుమ శ్రీ స్వామి వెలసినందున, మద్దులేటీ స్వామిగా, మద్దులేటీ నరసింహ స్వామిగా పిలువ బడుతూ నిత్య పూజాధికములు, పొందు చున్నారు. దేవాలయము నందు నిత్య పూజాధికములు పాంచ రాత్ర ఆగమాను సారముగా వివిధ సేవలు నిర్వహింప బడు చున్నాయి.




## అంబేద్కర్ కు అమిత్ షా క్షమాపణ చెప్పాలి... కాంగ్రెస్

**కొత్తపల్లి: జనవరి 09 పల్లె వెలుగు** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై బిజెపి నేత అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మంత్రి అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు అతాఉల్లా, ఉపాధ్యక్షులు ఎంపీ. మద్దిలేటి( మధు)లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో అంబేద్కర్ విగ్రహము ముందు వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎఐసిసి పిసిసి డిసిసి సంయుక్త పిలుపు మేరకు కాంగ్రెస్ చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి, నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్, నందికొట్కూరు ఇంచార్జ్ తేనె నాగరాజు ఆదేశాల మేరకు కొత్తపల్లిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టడం జరిగింది అన్నారు. అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. రాజ్యాంగ నిర్మాత పై ఇష్టానుసారంగా మాట్లాడడం అమిత్ షాకు తగదు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సద్దాం నూరుల్లా పలువురు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి డిగ్రీ కలశాల జాబ్ మేళాకు విశేషస్పందన



**చాగలమర్రి. జనవరి 09 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో శ్రీ వాసవి డిగ్రీ కళాశాలలో జరిగిన ఆల్ డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యములో జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కంపెని రిక్రూట్మెంట్ ఆఫీసర్ సాయి సునీల్ మాట్లాడుతు ఈ జాబ్ మేళాకు దాదాపు 110 మంది యువతి యువకులు హాజరయ్యారన్నారు. ఇందులో 90 మందిని సెలెక్ట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సూపర్వైజర్ నితిన్ , వాసవి డిగ్రీ కాలేజ్ కరెస్పాడెంట్ బడిగేంచల రఘురాం , సెక్రటరీ బొడ్డు పుల్లారెడ్డి , శ్రీ వాసవి ఇంటర్ కలశాల కరెస్పాండంట్ రమణ గుప్తా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యం.షాబుద్దిన్ , కంప్యూటర్ లెక్చరర్ మహేశ్వరయ్య , పాల్గొన్నారు.



# పతకాలు సాధిస్తే నజరానా అందజేస్తా

**- రాష్ట్ర డ్రాగన్ బోట్ సంఘం అధ్యక్షుడు న్యాయవాది శ్రీధర్ రెడ్డి**




**కర్నూలు పల్లె వెలుగు** ఈనెల 11 నుంచి 12 వరకు శ్రీకాకుళం జిల్లా పలాసలో జరగబోయే 41వ రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో కర్నూలు జిల్లా క్రీడాకారులు పాల్గొని విజేతలుగా తిరిగి రావాలని రాష్ట్ర డ్రాగన్ బోట్ సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందరరేగా గురువారం జిల్లా టెన్నికాయిట్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులను ఆయన కర్నూలు రైల్వే స్టేషన్ నుంచి వీడుకోలు పలికారు. ఈ సందరరేగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా సూర్తీతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా క్రీడాకారులు విజేతలుగా నిలిస్తే ప్రత్యేకంగా నగదు నజరానాన్ని అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి,ప్రైవేట్ స్కూల్ పిఈటిల సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న సుంకన్న,డిఎస్ఏ ఫెన్సింగ్ శిక్షకుడు మహేశ్వరరావు, వాలీబాల్ శిక్షకుడు రవి, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## దిక్కులేని అబాగ్యులకు సేవ చేయడమే భాను సంస్థ లక్ష్యం

**-లయన్ దనాల రవికాంత్ బాబు**





**నంద్యాల ప్రతినిధి. జనవరి 09 . పల్లె వెలుగు** భాను స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో దిక్కులేని అబాగ్యులకు రగ్గులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవర గుట్టు మాబు బాష , పరదేశి విజయ్ శేఖర్ , దూదేకుల ఖాసీం సాహెబ్ , దూదేకుల హుస్సేన్ బీ , పెద్దనాగి నాగ వెంకట లక్ష్మమ్మ , మేరీ సలోమి , సయ్యద్ ఖాద్రి వీరికి నా హ ృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. భాను సంస్థ అధ్యక్షులు దనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ చలికి బాధ పడుతున్న అబాగ్యులకు గత నాలుగు సంవత్సరాలనుండి వారికీ స్వయంగా నేను వెళ్ళి రగ్గులు కప్పి రావడం జరుగుతుంది అలాగే ఈ సంవత్సరం కూడ నేను భాను సంస్థ సభ్యులు కలసి అబాగ్యులకు రగ్గులు కప్పి రావడం జరిగింది, ఇప్పటి వరకు 145 సేవ కార్యక్రమాలు కుల మతా లకు అతీతంగా నిర్వహించడం జరిగింది,అందులో భాగంగా దేవరగుట్టు బాష , 135 సేవ కార్యక్రమాలకు ఆర్థిక సహాయం చేసిన దాత భాను సంస్థ వెన్నెముక, భగవంతుడు మాబు బాష ని, వారి కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని వారికీ మంచి ఆరోగ్యం,అలాగే వారు చేసే ప్రతి పనిలో విజయం అందించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఈ కార్యక్రమం లో దూదేకుల ఖాసీం సాహెబ్ , పరదేశి విజయ్ శేఖర్ , శెట్టిపల్లి గురుమోహన్ , బండారి విజయ్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# దైవ భక్తికి ప్రతీక ఇస్తేమా

**–మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి**

**ఆత్మకూరు. జనవరి 09 . పల్లె వెలుగు** :ప్రతి ఒక్కరిలో దైవ భక్తిని పెంపొందించేందుకు తబ్లిక్ ఇస్తేమా ప్రతీకగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసన ఉమ్ మూమి తబ్లిక్ ఇజ్ తేమా (ఇస్తేమా) ను గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సందర్శించి ఇస్తే మాకు వచ్చిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇస్తే మాకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, అన్ని వసతులు ఏర్పాటు చేసిన అధికారులకు బైరెడ్డి నంద్యాల ఎంపీ డా.బైరెడ్డి శబరి తరపున అభినందనలు తెలియజేశారు. మనిషికి ముఖ్యంగా మూడు భయాలులి ఉండాలన్నారు. ఒకటి దేవుడు అంటే భయం ఉండాలి... రెండు తల్లిదండ్రులంటే భయం ఉండాలి.. సమాజం అంటే భయం ఉండాలి ఈ మూడు భయాలు ఉంటే సమాజం అభివ ృద్ధి చెందుతుందని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అన్ని మతాలవారు అభివ ృద్ధి చెందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల్లో దైవభక్తిని పెంపొందించేందుకు ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు జరగడం అభినందనీయమన్నారు.



# బాల అకాడమీ లో వైభవంగా సంక్రాంతి సంబరాలు





నంద్యాల ప్రతినిధి. జనవరి 09 . పల్లె వెలుగు ):ప్రభాత కిరణాల వెలుగులో, భోగిమంటల భగభగలతో, పచ్చని తోరణాలతో, అందమైన రంగవల్లులతో, శుభాన్నిచ్చే గోమాత పూజతో, నోరూరించే తీయని పొంగలితో, రంగురంగుల పతంగులతో సంప్రదాయ వస్త్రధారణతో నిండైన పూర?కుంభంతో సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలుకుతూ సాగిన సంక్రాంతి సంబరాల కార్యక్రమం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాఠశాల ప్రిన్సిపల్ మాధవీలత పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ సంప్రదాయ వస్త్రాలను ధరించారు. ప్రిన్సిపల్ మాధవీలత పిల్లలకు భోగి పళ్ళు పోశారు ముగ్గుల పోటీలు నిర్వహించారు .ఈ సందరరేగా ప్రిన్సిపల్ మాధవీ లత మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మొదటిగా వచ్చే ఈ సంక్రాంతి పండుగ విశిష్టతను తెలుపుతూ ఈ సంక్రాంతి విద్యార్థులు ఆశలు కలలు లక్షణాలను నిజం చేస్తూ విద్యార్థుల జీవితాల్లో నూతన కాంతులు నింపాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మాధవీలత విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## చదువుల తల్లి ఫాతిమా 194 వ జయంతి



కర్నూలు ప్రతినిధి. జనవరి 09 . పల్లె వెలుగు కర్నూలు నందలి స్థానిక బి క్యాంపు లో గల యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో భారతదేశ మొట్ట మొదటి ముస్లీమ్ ఉపాధ్యాయులు, చదువుల తల్లి ఫాతిమా షేక్ 194 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా మహిళా ఐక్య వేదిక టీమ్ నిర్వహించారు.

# చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి సహకరిస్తాం: మంత్రి ఫరూక్.




**-మంత్రి ఫరూక్ ను కలిసిన నంద్యాల జిల్లా చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘంలి**

**-వీధి వ్యాపారస్తుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు:మంత్రి ఫరూక్**

**-రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్స్ ఏర్పాటు**

**-మెప్మా ద్వారా సంక్షేమ పథకాలు**

నంద్యాల ప్రతినిధి. జనవరి 09 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం, సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవి క ృష? ఆధ్వర్యంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ,న్యాయ శాఖ మంత్రి ఎన్. ఎం.డి. ఫరూక్,తెలుగు దేశం పార్టీ నాయకులు ఫయాజ్ లను స్థానిక కార్యాలయంలో కలవడం జరిగింది.నంద్యాల జిల్లా చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శి చిన్న మాతంగి ఉమా మహేష్,ఇతర కార్యవర్గ సభ్యులను డాక్టర్ రవి క ృష? మంత్రి ఫరూక్, ఫయాజ్ లకు పరిచయం చేశారు.డాక్టర్ రవి క ృష?, మహబూబ్ బాషా చిన్న వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి చేపట్టవలసిన కార్యక్రమాలు మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు.ఈ సందరరేగా మంత్రి ఫరూక్ స్పందిస్తూ మెప్మా ద్వారా వీధి వ్యాపారస్తులలో అవసరమైన వారికి నూతన గుర్తింపు కార్డుల జారీ,ఇది వరకు ఇచ్చిన కార్డుల రెన్యువల్ చేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి పెద్ద ఎత్తున ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని, ప్రతి పట్టణంలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, పైలట్ ప్రాజెక్టు నెల్లూరు జిల్లా మైపాడు రోడ్డులో ఏర్పాటు చేస్తున్నారని, నంద్యాలలో కూడా స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ జోన్ ఏర్పాటుకు క ృషి చేస్తామని అన్నారు. కేంద్ర వీధి వ్యాపారస్తుల రక్షణ చట్టానికి అనుగుణంగా టౌన్ వెండింగ్ కమిటీ ఏర్పాటు చేసి, మెప్మా ద్వారా వీధి వ్యాపారస్తుల సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు.డాక్టర్ రవి క ృష? మంత్రి ఫరూక్ సానుకూల స్పందనకు ధన్యవాదాలు తెలిపారు.మంత్రి ఫరూక్ ను సంఘం తరపున సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ఫయాజ్,నంద్యాల జిల్లా చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహబూబ్ బాషా, ప్రధాన కార్యదర్శి చిన్న మాతంగి ఉమా మహేష్,ఉపాధ్యక్షులు అజీజ్ ఖాన్, మద్దినేని వెంకటరమణ, కోశాధికారి ఎస్.ఎ.అలీమ్, సంయుక్త కార్యదర్శులు షేక్ ఖాజా హుస్సేన్, పిచ్చిక లోకేష్, మహబూబ్ బాషా (మున్నా), బాణాల వెంకటేశ్వర్లు ఆచారి, కార్యవర్గ సభ్యులు శివ ఆచారి, షేక్ పాంషావలి, గద్వాల బ్రహ్మయ్య, నిమ్మకాయల మహబూబ్ బాషా, పోతురాజు సంధ్యారాణి, గఫార్, వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్, దూదేకుల మస్తాన్,వడ్డే నాగరాజు, టి.వెంకటరమణ, వడ్డే పెద్దయ్య పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో కలలు వెలికి తీయడమే లక్ష్యం

## సెయింట్ ఆన్స్ స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ స్మిత

## వైజ్ఞానిక ప్రదర్శనను పరిశీలిస్తున్న హెడ్మాస్టర్




చాగలమర్రి. జనవరి 09 . పల్లె వెలుగు :చదువుతోపాటు విద్యార్థుల్లో దాగి ఉన్న కలలను వెలికి తీయడమే లక్ష్యమని సెయింట్ ఆన్స్ స్కూల్ కరస్పాండెంట్, హెడ్మాస్టర్ తెలిపారు. బుధవారం సెంటెన్స్ స్కూల్ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ స్మిత మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తమంతట తామే విజ్ఞానంతో సైన్స్ పరిశోధన చేసేందుకు ప్రయత్నించడం హర్షనీయమన్నారు. తరగతి గదులలో ఉపాధ్యాయులు చెప్పిన పరిశోధనల ఆధారంగా వివిధ రూపాలలో ప్రదర్శించడం ద్వారా విద్యతోపాటు విజ్ఞానం కూడా వస్తుందన్నారు. నర్సరీ నుండి ఐదవ తరగతి వరకు విద్యార్థుల ప్రతిభ కనుపరచారన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ఆయా తరగతుల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఉమ్రా యాత్రకు మంత్రి ఫరూక్



**-మక్కా, మదీనా ప్రార్థన మందిరాల సందర్శన**

అమరావతి . జనవరి 09 పల్లె వెలుగు

ఆంధ్రప్రదేశ్ న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఉమ్రా యాత్రకు బయలుదేరనున్నారు. ఈనెల 10వ తేదీ శుక్రవారం రాత్రి బయలుదేరి వెళ్లనున్నారు.ఉమ్రా యాత్రలో భాగంగా మక్కా, మదీనా ప్రార్థన మందిరాల సందర్శన అనంతరం 18వ తేదీన మంత్రి ఫరూక్ తిరిగి రానున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్రా యాత్రకు బయలుదేరుతున్న మంత్రి ఫరూక్ ను మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య అధికారులు, ఇంకా పలువురు ముఖ్యులు అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్రా యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకొని రావాలని ఆకాంక్షిస్తూ దువా చేశారు. ఈ సందరరేగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం, శాంతి సౌభాగ్యాల కోసం, రాష్ట్ర సమగ్రాభివ ృద్ధి కోసం ఉమ్రా యాత్రలో ప్రార్థిస్తానని పేర్కొన్నారు.

చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలి.. మంత్రి ఫరూక్

జీవన మార్గంలో ఏ రంగంలో రాణించాలన్నా , చదువుకోవడం ద్వారానే అది సాధ్యమవుతుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతి లోని తన క్యాంపు కార్యాలయంలో భారతదేశ తొలి ముస్లిం ఉపాధ్యాయురాలిగా, ఆదర్శప్రాయురాలిగా నిలిచిన షేక్ ఫాతిమా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. షేక్ ఫాతిమా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే లతో కలిసి షేక్ ఫాతిమా కలిసి పని చేశారని అన్నారు. బాలికా విద్య కోసం అహర్నిశలు క ృషిచేసిన భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలిగా షేక్ ఫాతిమా కార్యాచరణ అమలు లో ఎన్నో ఇబ్బందులకు, భౌతిక దాడులకు కూడా గురైనప్పటికీ తాను అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసిన ఘనత సొంతం చేసుకుని భావితరాలకు ఆదర్శప్రాయురాలిగా నిలిచిందని అన్నారు. మైనారిటీ వర్గాలు, ప్రజలందరూ చదువుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం,ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. చదువు తోనే తాము అనుకున్న రంగంలో ఉన్నత స్థాయిలోకి చేరేందుకు మార్గం సులభతరం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి , అభివ ృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. బాలిక విద్య కోసం ఎంతో క ృషి చేసిన షేక్ ఫాతిమా సేవలను ప్రభుత్వం 8వ తరగతి పాఠ్యపుస్తకాల్లో ఆమె జీవిత చరిత్రను, సేవలు, పడిన కష్టాలను



సవివరంగా పేర్కొంటూ తెలుగు పాఠ్యపుస్తకంలో చేర్చి తగిన గౌరవం కల్పించడం జరిగిందని మంత్రి ఫరూక్ అన్నారు.లి

ఉరుసు వేడుకలకు హాజరైన మంత్రి ఫరూక్

లివిజయవాడ సమీపంలోని కొండపల్లి గ్రామంలో జరిగిన హజరత్ సయ్యద్ షా బొఖారి(ర. అ) వారి 428 వ ఉరుసు- ముబారక్ ఉరుసు మహొత్సవం తొలి రోజు కార్యక్రమానికి న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు. మూడు రోజులపాటు ఉరుసు మహొత్సవాన్ని నిర్వాహకులు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. పురాతన దర్గాను సందర్శించిన మంత్రి ఫరూక్ చాదర్ ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు



## వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా డాక్టర్ దాల్మిల్ అమీర్





నంద్యాల ప్రతినిధి. జనవరి 09 .పల్లె వెలుగు :వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు క ృషి చేసిన, సముచిత స్థానం కల్పించిన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, నాగిని రవి సింగారెడ్డి కి ప్రత్యేకంగా డా. దాల్మిల్ అమీర్ క ృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నిక చేసి గొప్ప అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు.నంద్యాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క ృషి చేస్తానాని తెలిపారు. మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి జన్మదినం సందరరేగా ముందస్తుగా కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఇటీవల అమెరికన్ యూనివర్సిటీ వారిచే గౌరవ డాక్టరేట్ పొందిన సంధరరేగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి డా. దాల్మిల్ అమీర్ బాషకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అయ్యబాబోయ్ దోమలు..

## కానరాని ఫాగింగ్..

శిరివెళ్ల పల్లె వెలుగు మండలంలోని ప్రజలు దోమల బెడదుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకపక్క సీజనల్ వ్యాధులు భయం వెంటాడుతుంది.

దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు కూడా పొంచి ఉండడంతో వారి ఆందోళన మరింత పెరుగుతుంది. నివారణ చర్యలు అంతంత మాత్రంగానే చేపడుతుండడంతో దోమలు ఉద ృత పెరిగి రోజురోజుకు పెరిగిపోతుంది. ముఖ్యంగా రాత్రిపూట తక్కువ పగులు అధిక ఉష్?గ్రతలతో విపరీత వాతావరణాల పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో దోమలు తీవ్రత భారీగా పెరుగుతుంది. బయట నిలబడాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. దోమల కారణంగా డెంగ్యూ ,మలేరియా తదితర వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుంది. జ్వర పీడితులను గుర్తిస్తే కనీసం ఆ చుట్టుపక్కల ప్రాంతాలో నైనా దోమలు నివారణ చర్యలు చేపట్టేవారు. అయితే ఇప్పుడు అటువంటి పరిస్థితులు కూడా కరువయ్యాయని పలు గ్రామాల్లోని ప్రజలు చెబుతున్నారు. దోమలు ఉద ృతి పెరగడానికి కారణమవుతుందని ప్రజలు అంటున్నారు. డ్రైనేజీలో సిల్టు తొలగింపు పక్రియ కూడా మండలంలోని పలు గ్రామాల్లో పూర్తికాలేదు.



దీంతో నీరు సక్రమంగా దిగువకు పారడం లేదంటున్నారు. గ్రామాల్లో ఫాగింగ్ చేసిన దాఖలు లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆయా గ్రామా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్సీ, ఎస్టీ డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ముద్దం నాగ నవీన్ నియామకం



నంద్యాల ప్రతినిధి. జనవరి 09 . పల్లె వెలుగు నంద్యాల జిల్లా ... ఎస్సీ, ఎస్టీ డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ లో నంద్యాల పట్టణం 19 వ వార్డుకు చెందిన ప్రముఖ విద్యార్థి , యువజన ప్రజాసంఘాల నాయకులు ముద్దం నాగ నవీన్ సభ్యుడిగా నియామకం అయ్యారు, గత 15 సంవత్సరాలుగా ప్రజా సేవలో , బడుగు బలహీనులకు , అణగారిన దళిత వర్గాలకు అయన చేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం ఆయనను నియమించడం పట్ల జిల్లా వ్యాప్తంగా విద్యార్థి , యువజన , ప్రజాసంఘాల నాయకులు హర్షము వ్యక్తం చేశారు.

## పంచాయతీ వేలం పాటల బకాయిదారులకు నోటీసులు జారీ

### ఈవో అశ్విని కుమార్.



పల్లె వెలుగు – శిరివెళ్ల : మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ బహిరంగ వేలం పాటలకు సంబంధించినటువంటి బకాయిల రికవరీ కోసం నోటీసులు జారీ చేసినట్లు ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. శిరివెళ్ల మేజర్ పంచాయతీ వేలం పాటలకు సంబంధించి 2014 నుండి 2023 వరకు 28 లక్షల బకాయి ఉన్నట్లు తెలిపారు. దిన మార్కెట్, సంత మార్కెట్, మరియు కబేలా మార్కెట్లకు సంబంధించి 28 లక్షలు బకాయి ఉండగా ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం నోటీసులు జారీ చేశామన్నారు. గ్రామపంచాయతీకి బహిరంగ వేలం పాటల ద్వారా బకాయిలు పడ్డ ఏడు మందికి నోటీసులు జారీ చేశామని నోటీసులకు స్పందించని పక్షంలో తదుపరి న్యాయపరమైనటువంటి ఆర్ఆర్ యాక్ట్ చర్యలకు గ్రామపంచాయతీ సిద్ధమవుతుందని ఈ సందర్భంగా ఈవో అశ్విని కుమార్ తెలియజేశారు.

## ఉచిత ధ్యాన యోగా శిక్షణా శిబిరంను సద్వినియోగం చేసుకోండి

కొత్తపల్లి: జనవరి 09 పల్లె వెలుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించ బోతున్న ఉచిత ధ్యాన యోగా ఆధ్యాత్మిక శిక్షణా శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని గురువు జ్ఞానప్రసాద్ గురువారం తెలిపారు. ఈనెల 11 వతేది నుంచి 13 వ తేదివరకు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్లో ఉచిత ధ్యాన యోగా శిక్షణా శిబిరంను నిర్వహిస్తున్నామని చెప్పారు. యోగా చేయడం ద్వారా ఎన్నో ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయని పేర్కొన్నారు. యోగా చేయడం ద్వారా శారీర, మానసిక ద ృఢత్వం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు యువతి, యువకులు ఈ ఉచిత ధ్యాన యోగా ఆధ్యాత్మిక శిక్షణాశిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ యోగా కార్యక్రమం ఉదయం 6 గంటలనుంచి 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## ఉత్తర ద్వార దర్శనంతో వైకుంఠ ఏకాదశి

దొర్నిపాడు జనవరి 9పల్లె వెలుగు మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో వెలిసిన శ్రీ మాధవస్వామి దేవాలయం నందు ఆలయ ఈవో వీరయ్య ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం ఐదు గంటల నుండి ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి దర్శనం చేసుకోవచ్చని ఆలయ పూజారి శ్రీనివాసులు తెలిపారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన ముక్కోటి ఏకాదశి పండగ పర్వదినాన్నిపురస్కరించని ప్రతి మనిషి ఉత్తర ద్వారం గుండా వెళ్లి వెళ్లిస్వామివారిని దర్శించుకుంటే చేసిన పాపాలు తొలగిపోయి సకల సౌభాగ్య అష్ట ఐశ్వర్యాలతో ఉంటారన్నారు ఉత్తర ద్వార దర్శనంతో జన్మ పునీతమవుతుందని అన్నారు కనుక ప్రతి ఒక్కరు శుక్రవారం స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శనం చేసుకోవాలని ఆయన తెలిపారు వచ్చే భక్తాదులకు అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందని ఆయన తెలిపారు

## ముగ్గులతో సంక్రాంతి శోభ



జూపాడుబంగ్లా జనవరి 9 పల్లె వెలుగు మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ లో రంగురంగుల రంగవల్లులతో భూమాత పులకరించగా పూలతో అలంకరించిన ముగ్గులు చూపు రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి పండగ వాతావరణాన్ని తీసుకొచ్చారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంబరాలను ప్రారంభించారు. రంగవల్లులు గో బ్బెమ్మలతో పాఠశాల ప్రాణంగము పండగ వాతావరణం నెలకొంది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పండగలు ఐక్యతకు చిహ్నాలని పేర్కొన్నారు.



## మల్లన్న ఉండి ఆదాయం

శ్రీశైలం జనవరి 9 పల్లె వెలుగు (09.01.2025)న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,39,61,457/- నగదు రాబడిగా లభించింది.ఈ హుండీ ఆదాయాన్ని భక్తులు గత 23 రోజులలో (17.12.2024 నుండి 08.01.2025 వరకు) సమర్పించడం జరిగింది.ఈ నగదుతో పాటు 139 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారం, 5 కేజీల 400 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు 481, కెనడా డాలర్లు - 35, సింగపూర్ డాలర్లు -60, యూకే ఫౌండ్స్ %--% 20, మలేషియా రింగిట్స్ 15, కత్తారు రియాల్స్ 4.5, యూఏఈ దిర్హామ్స్ - 140, ఆస్ట్రేలియా డాలర్లు - 60, జపాన్ యన్స్- 1, సౌదీ అరేబియా - 50, రోమనియ లియాస్ - 10, ఉగండా షిల్లింగ్స్ %--% 2,000, ఓమన్ బైసా - 600, ఈరోస్ - 10పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఎం. రమణమ్మ, యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ డాల్మిల్ అమీర్ కు ఆర్యవైశ్యులు సత్కారం



నంద్యాల ప్రతినిధి. జనవరి 09 . పల్లె వెలుగు డాక్టర్ డాల్ మిల్ అమీర్ కి ది అమెరికన్ గ్లోబల్ విశ్వవిద్యాలయం సంస్థ వారు డాక్టరేట్ ప్రధానం చేయడంతో ఈరోజు నంద్యాల పట్టణంలోని ఆయన కార్యాలయంలో పలువురు ఆర్యవైశ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ

ఎంతో పేద ప్రజలకు, అనాధ పిల్లలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున డాక్టరేట్ ప్రధానం చేయడం గర్వించదగ్గ విషయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## ఆర్థిక గణాంక శాఖ అధికారులు తనిఖీలు



జూపాడు బంగ్లా జనవరి 9 పల్లె వెలుగు మండల కేంద్రంలోని గురువారము ఆర్థిక గణాంక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆర్థిక గణాంక సహాయ సంచాలకులు ఇ. ఓబులేష్ మండల తహసిల్దార్ వ్యవహరిస్తున్న అర్థ గణాంక శాఖకుసంబంధించిన రికార్డులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన వర్షపాత నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. జూపాడు బంగ్లాలో ఏర్పాటుచేసిన డైలీ కేంద్రం కు ఎంపికైన షాపును సందర్శించి ధరల వివరాలను రిజిస్టర్ తనిఖీ చేశారు. ఆయన వెంట మండల సహాయ అధికారులు ఏ. హనుమంతు, సుస్మిత ,జనరల్ స్టోర్ యజమాని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఎరువులు, రసాయనిక మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు



ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 9, పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండల పరిధిలోని పెర్టిలైజర్ డీలర్లు ఎరువులు, రసాయనిక మందులు ఎం ఆర్ పి రెట్లకే విక్రాయించాలని, నియమ నిబంధనలు పాటించకుండా అధిక ధరలకు అమ్మితే తగిన చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గురువారం తమ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పెర్టిలైజర్ డీలర్లు వ్యవసాయ ఎరువులు, రసాయనిక మందులు ప్రతి రైతుకు ఎం ఆర్ పి ధరలకే విక్రయించాలన్నారు. కొనుగోలు రైతులకు రసీదు అందజేయాలని తెలిపారు. అలాగే డీలర్ల వద్ద బిల్లు బుక్కులు, స్టాక్ రిజిస్టర్లు అఫ్ డేట్ గా వుంచుకోవాలన్నారు. అలాగే ప్రతి రోజు పెర్టిలైజర్ నిలువలు, గరిష్ట అమ్మకపు ధర అందరికి కనిపించేవిధంగా ప్రదర్శనగా వుంచాలన్నారు. నియమ నిబంధనలు అనుసరించి వ్యాపరాలు చేసుకోవాలని, లేనియెడల పెర్టిలైజర్స్ యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## చాక్ ఫీస్ పై స్వామి దశావతారాలు

### -ప్రముఖ చిత్రకారుడు హంస అవార్డు గ్రహీత చింతలపల్లె కోటేష్





నంద్యాల ప్రతినిధి. జనవరి 09 . పల్లె వెలుగు నంద్యాల కు చెందిన ప్రముఖ చిత్రకారుడు హంస అవార్డు గ్రహీత చింతలపల్లె కోటేష్ వైకుంఠ ఏకాదశి ని పురస్కరించుకొని ఓకే చాక్ ఫీస్ పై ఇరువైపుల స్వామి యొక్క పది అవతారాలను వాటర్ కలర్స్ తో మైక్రో బ్రష్ ద్వారా మూడు గంటల సమయంలో వినూత్నంగా వేశారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ దశవతారాలు అంటే మహా విష?వు యొక్క పది ప్రధాన అవతారాలు. లోకంలో అధర్మం పెరిగినప్పుడు ధర్మాన్ని రక్షించడానికి, చెడును అణచి వేయదానికి, మంచిని నిలబెట్టడానికి భగవంతుడు అవతరిస్తాడు. కోటేష్ వేసిన ఈ చిత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అవతారం, నరసింహ, వరాహ, వామన, కుర్మా, మత్స్య, పరుశురామ, రాముడు, క ృష?డు, కల్కి ఇలా పది అవతారాలను అదుతేంగా వేసాడు. వైకుంఠ ఏకాదశి రోజున వైకుంఠ వాకిళ్ళు తెరుచుకొని వుంటాయి. మహా విష?వు గరుడ వాహనం పై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తులకు దర్శన మిస్తాడు. కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అని కూడ అంటారు. ఈ పవిత్రమైన రోజున స్వామిని దర్శనం చేసుకుంటే కష్టాలు తొలగి సుఖ శాంతులతో సంతోషంగా వుంటారు. వెంకటేశ్వర స్వామి పై వున్నా భక్తి తో ఈ చిత్రాన్ని ఇలా చాక్ ఫీస్ పై వినూత్నం వేశారు.

## జనవాదం దినపత్రిక ప్రజల వెలుగు రేఖ



**శిరివెళ్ల( పల్లె వెలుగు** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున క ృషి చేస్తూ ప్రజల అధికారుల ప్రజాప్రతినిధుల అభిమానాన్ని సురగొన్న జనవాదం పత్రిక క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అశేస జనవాహిని మధ్య మాజీ జడ్పిటిసి యామాగురప్ప ఆవిష్కరించారు. సీనియర్ జర్నలిస్ట్ మండల ప్రజలకు సుపరిచితుడుగా ఉంటూ ఎందరో హ ృదయాల్లో అభిమానిగా చెరగని ముద్ర వేసుకున్న కాలువ సత్యనారాయణ ఆధ్వర్యంలో జనావాదం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పలు వర్గాల ప్రజల మధ్య ఉత్సాహాభరిత వాతావరణంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందరరేగా మాజీ జడ్పిటిసి యామా గుర్రప్ప మాట్లాడుతూ కాలువ సత్యనారాయణ సీనియర్ జర్నలిస్టుగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకువస్తూ పరిష్కారానికి క ృషి చేసిన సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విలేకరి వ ృత్తిలో ఉన్న సత్యనారాయణ జనవాదం పత్రికకు వన్నె తెచ్చారని యామా గుర్రప్ప పేర్కొన్నారు.

జనవాదం పాఠకులకు అభిమానులకు పత్రికా చందాదారులకు క్యాలెండర్ కు ప్రకటనలు ఇచ్చిన శ్రేయోభిలాషులకు అందరికీ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పంచిపెట్టి సీనియర్ విలేకరిగా సత్యనారాయణ తన సత్తా చాటుకున్నారు.

## ఎస్సి ఎస్టీ డిస్ట్రిక్ విజిలెన్స్ మనటరింగ్ కమిటీ మెంబర్ గా లింగాల నాగరాజు ఎంపిక.



**నందికొట్కూరు జనవరి 9 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ డివీఎంసీ కమిటీ మెంబర్ గా నందికొట్కూరు కి చెందిన దళిత ఉద్యమ నాయకులు లింగాల నాగరాజు( అలియాస్ స్వాములు )ఎంపికయ్యారు. గురువారం నంద్యాల పట్టణంలోని పోన్నాపురం కాలనీలో షెడ్యూల్ కులాల డిడి కార్యాలయంలో సూపర్డెంట్ జమున చేతుల మీదుగా ఆర్డర్ కాపీని అందుకున్నారు. ఈ సందరరేగా వారు మీడియాతో మాట్లాడారు. గత 30 సంవత్సరాల నుండి దళిత సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తున్న తరుణంలో నన్ను గుర్తించి నాపై నమ్మకం ఉంచి నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య , టిడిపి నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మండ్రా శివానంద రెడ్డి ల సహకారంతో ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం మరింత చొరవ తీసుకునేందుకు డివిఎంసి మెంబర్ గా అవకాశం కల్పించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానని వారు తెలిపారు.

## కౌలు రైతులు పంట రుణాలు తీసుకోండి.

**బేతంచెర్ల జనవరి 9( పల్లె వెలుగు** గురువారం బేతంచెర్ల మండలం బుగ్గానిపల్లె గ్రామం లో హార్టికల్చర్ అసిస్టెంట్ శివ నాగేంద్ర ఆధ్వర్యం లో, కౌలు రైతులతో సిమెంట్ నగర్ కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీ.కరుణాకర్,అగ్రికల్చర్ లోన్స్ ఆఫీసర్ దేవేంద్ర కుమార్ మరియు బ్యాంక్ కరెస్పాండెంట్ మధు కుమార్ సమావేశం నిర్వహించడం జరిగిందని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులకు పంట రుణాలు అందిస్తామని తెలిపారు. కావున కౌలు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది. మరియు బ్యాంక్ లో అందుతున్న సేవల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బేతంచర్ల నగర పంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు మరియు హార్టికల్చర్ అసిస్టెంట్ శివ పాల్గొనడం జరిగింది.



## ఘనంగా జువ్వాజి సుంకన్న గౌడు జయంతి వేడుకలు.



**నందికొట్కూరు జనవరి 9 పల్లె వెలుగు** మున్సిపాలిటీ స్థలదాత కీర్తి శేషులు జువ్వాజి సుంకన్న గౌడ్ 137వ జయంతి వేడుకలు పురపాలక సంఘం మరియు జవ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేఈ ప్రభాకర్ గౌడ్,వీర కుమార్ గౌడ్, హాజరయ్యారు. మొదట మున్సిపాలిటీ ఆవరణలోని జువ్వాజి సుంకన్న గౌడ్ విగ్రహానికి మున్సిపల్ రెవిన్యూ అధికారి మధుబాబు పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీకాంత్ గౌడ్ జువ్వాజి సుంకన్న గౌడ్ పేరుమీద సేవలు ఇప్పటికీ కొనసాగిస్తున్నారని కొనియాడారు. కరోనా విపత్తులో సేవాసమితి కమిటీ సభ్యులు వీర కుమార్ గౌడ్, దేశెట్టి శ్రీనివాసులు, బజాజ్, రంగస్వామి, జయన్న చేసిన సేవలు వెలకట్టలేనిటివని అన్నారు. వారిని శాలువాతో సత్క రించి మెమొంటో అందజేశారు. కరోనా విపత్తు సమయంలో 65 రోజులు భోజన వసతి కొరకు సేవలందించిన సభ్యులందరికీ జవ్వాజి సుంకన్న గౌడ్ సేవా సమితి తరపునవీరికి సాయిరాం కాలేజ్ కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి, శ్రీరామ థియేటర్ అధినేత రామిరెడ్డి కి ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణ నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వీర కుమార్ గౌడ్, శేఖర్ గౌడ్, కరుణాకర గౌడ్, కిషోర్ గౌడ్, రాజా గౌడ్, ఏఈ దినేష్ కుమార్, సీఐ విష?వర్ధన్ రెడ్డి, సీఈఓ శాంత కుమార్, గౌడ సంఘం నాయకులు నాగార్జున గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## స్కాలర్స్ హై స్కూల్ నందు ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు.




**నందికొట్కూరు జనవరి 9 పల్లె వెలుగు** స్కాలర్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గురువారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను పాఠశాల కరెస్పాండెంట్ కాలూరి లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. సంక్రాంతి సంబరాలు లో భాగంగా విద్యార్థులు రంగురంగుల రంగుల వల్లికలు, హరిదాస్ పాటలు, భోగి మంటలు, భోగిపళ్ళతో సంక్రాంతి పండుగ కనువిందు చేశారు. అనంతరం పరాశాల కరస్పాండెంట్ కాలూరి లక్ష్మీ శివప్రసాద్, కాలూరి శివప్రసాద్ లు మాట్లాడుతూ భారతదేశ ము విభిన్న సంస్కృతి ఆచార సంప్రదాయాలకు నిలయమని అందుకే భిన్నత్వంలో ఏకత్వం అని భారతదేశాని కి విశిష్టమైన లక్షణమని కొనియాడా రు. సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చాకరాజు వేముల గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణం

**దొర్నిపాడు జనవరి 9 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని చాకరాజు వేముల గ్రామంలో కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పెద్దలు తెలిపారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఉదయం 8:50 గంటలకు కళ్యాణ కార్యక్రమాలు నిర్వహిస్తారు అన్నారు ఉదయం గణపతి పూజ పుణ్యవచనము ,రక్షాబంధనం కన్యాదానం, మహా మాంగల్య ధారణ ,కార్యక్రమాలు ఉంటాయని అన్నారు అనంతరం కోలాటం ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు

## వాహనాలు తనిఖీ చేసిన ఎంవిఐ -3 లక్షల 12 వేలు జరిమానాలు విధింపు.



**బేతంచెర్ల జనవరి 9 పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం లో నిర్వహించిన సాధారణ తనిఖీలలో భాగంగా వాహనాలను మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ టి క్రాంతి కుమార్ తనిఖీ చేయడం జరిగింది.

రోడ్ టాక్స్ కట్టని పలు ట్రాక్టర్లు మరియు ఓవర్లోడ్ తో వెళుతున్న హెవీ గూడ్స్ వాహనాలకు,ఫిట్నెస్ లేని ఆటోలు మరియు అధిక లోడ్ తో వెళుతున్న ట్రాక్టర్లకు జరిమానా విధించడం జరిగినది, మొత్తం 3 ట్రాక్టర్లు, 3 హెవీ గూడ్స్ వాహనాలు 2 లైట్ గూడ్స్ వాహనాలు 2 ఆటోలు,4 టాటా మ్యాజిక్ మ్యాక్సీ క్యాబ్స్, 2 తుఫాన్ వైట్ బోర్డు వాహనాలు అలాగే పరిమితికి మించి విద్యారులతో వెళుతున్న ఒక స్కూల్ వాన్ ను మొత్తంగా 17 వాహనాలకు గాను 3,12,010/-( మూడు లక్షల పన్నెడువేల పది రూపాయలు ) జరిమానా విధించడం జరిగిందని ప్రకటన ద్వారా తెలియజేశారు.



## తిరుపతి ఘటన పై దిగ్రారేతి వ్యక్తం చేసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు** ....తిరుపతి ఘటన పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఒక ప్రకటనలో దిగ్రారేతి వ్యక్తం చేశారు...వైకుంఠ ద్వార దర్శనం టికెట్ల జారీ నేపథ్యంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మ ృతి చెందడం తనను తీవ్ర మనోవేదనకు గురి చేసిందన్నారు.. ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా టిటిడి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కోరిన ఎం.పి, మ ృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు.. మ ృతి చెందిన ఒకోకరికి రూ 25 లక్షలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించిందని ఎం.పి తెలిపారు..

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళాప్రాంగణం (శక్తి సదన్) ను పరిశీలించిన న్యాయమూర్తి

**కర్నూలు పల్లె వెలుగు** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం అనగా 09-01-2025 న ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళాప్రాంగణం (శక్తి సదన్) ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి రిజిస్టర్ ల ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించి, దిశ ఒన్ స్టాఫ్ సెంటరు ప్రాంగణ ఆవరణలో కాలువ నీటి అపరిశు భ్రత కారణంగా సంబందిత అధికారికి శుభ్రపరుచుకోవలసినదిగా ఆదేశాలను జారీచేశారు. ఈ సదస్సులో అక్కడ ఉన్న వారికి లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. సి. పి. ఓ. శారద సంబందిత అధికారులు, తదితరులు పాల్గొనారు.



# జిల్లా లో ఈనెల 20వ తేదీ నుండి రీ సర్వే ప్రారంభం.



**జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య.**

**కర్నూలు, పల్లె వెలుగు** ..జిల్లాలో ఈనెల 20వ తేదీ నుండి ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు క్రింద జిల్లాలో సర్వే కార్యక్రమం ప్రారంభం కానున్నదని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య. పేర్కొన్నారు."గురువారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కింద రీ సర్వే గురించి జిల్లాలోని %=ాణు% లు, మండల సర్వేయర్లకు, డిప్యూటీ తహసీల్దార్లకు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అవగాహన సదస్సు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 20వ తేదీ నుండి ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు క్రింద జిల్లాలో ని 25 మండలాలలో 25 గ్రామాలను పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసుకుని సర్వేను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆర్డీవోల ఆధ్వర్యంలో రీ సర్వే పై ప్రతి గ్రామంలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని జేసీ ఆదేశించారు..ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధుల తో కలిసి గ్రామసభలు నిర్వహించాలన్నారు..గ్రామ సరిహద్దులను గుర్తించి గ్రామంలోనీ అన్ని ప్రభుత్వ భూములను గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు..20వ తేదీ నుండి నిర్వహించే రీ సర్వేకు ముందుగా ప్రతి రైతుకు, పట్టదారునికి నోటీసులు జారీ చేయాలన్నారు..రీ సర్వే కు సంబంధించి ఇచ్చిన ఎస్ఓపిని తూచా తప్పకుండా పాటించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. గ్రామాన్ని 200 నుండి 250 ఎకరాల బ్లాక్‌లుగా విభజించాలి. ప్రతి గ్రామానికి అవసరాన్ని బట్టి 3 నుండి 4 బృందాలను కేటాయించాలి. ప్రతి బృందం 2 విలేజ్ సర్వేయర్లు, 1 విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ మరియు 1 విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ని కలిగి ఉండాలి.పై బృందాలతో పాటు, ఆ




గ్రామంలో పని చేస్తున్న ఒక విలేజ్ సర్వేయర్ మరియు ఒక విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ తో ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా కమ్యూనికేషన్ ప్రయోజనం కోసం ఒక ప్రత్యేక బృందాన్ని నియమించాలి మరియు వారు ఎక్కడ సమస్య తలెత్తినా హాజరు కావాలి.

ఈ విధంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలనిజిల్లా సర్వే అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్వే అధికారి మునికన్నన్,%=ాణు% లు, మండల సర్వేలకు, డిప్యూటీ తాసిల్దార్లకు తదితరులు పాల్గొన్నారు

## రైతులు ఎస్సీ కాలనీ నుండి పొలాలకు వెళ్లే రాస్తా విషయానికి పరిష్కారం లేదా

### జడ్ పి టీసీ. శకుంతల రెడ్డి...



**దొర్నిపాడు -జనవరి 9 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు ఎంపీడీవో కార్యాలయం నందు గురువారంమండలం సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షుడు అమర్నాధ్ రెడ్డి అధ్యక్ష తన నిర్వహించారుఈ సమావేశం లో జడ్పీ టీసీ శకుంతల రెడ్డి మాట్లాడుతూ దొర్నిపాడు గ్రామం లో ఉన్న రైతులు పొలాలకు వెళ్లాలంటేయస్ సి కాలనీ నుండి వెళ్లేవారు కాలినిలో రస్తా వివాదం అలాగే కొనసాగుతుందని ఆమెఅన్నారు రాస్తావిషయానికి. నమస్కారం లేదా అని మండల సర్వసభ సమావేశంలో అధికారులను ప్రశ్నించారు,రెండు వర్గాల సంబందించిన సున్నితమైన అంశం పెద్దది చేసి ఈ రోజు కొన్ని వందల ఎకరాలకు రైతులు పోవాలంటే ఇబ్బంది పడుతున్నారని అన్నారుఅది ప్రభుత్వ రస్త ఈ విషయం పై కలెక్టర్ ద ృష్టికి కుడా తీసుకోని పోయమన్నారు, కానీ క్రింది స్థాయి అధికారులనుండి స్పందన లేదన్నారు. ఈ విషయంపై అధికారులు స్పందిస్తు. మేము ఈ రస్త విషయం పై ఏమి చేయలేమని గ్రామ ప్రజలు తేల్చకోవాలన్నారు. దీని పై జడ్పీ టీసీ శకుంతల రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వవ్యవస్థలు భయ పడితేఇక ప్రజలకు ఏమి న్యాయం చేస్తామని అసహనం వ్యక్తం చేశారు ఇది రాజరికమా లేక ప్రజాస్వామ్య మా? ఆని అన్నారు అధికారుల అసమర్త తల వల్ల ఈ రోజు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి బాద్యులు ఎవరు? ఆని ప్రశ్నించారు. ఈ చిన్న విషయాన్నితక్షణం చర్య లు తీసుకొని పరిష్కరించాలని ఆమె అధికారులను కోరారు అనంతరం మండల విద్య అధికారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ. మండలం లోయూపి పాఠశాల ఒకటి, మూడు జడ్ పి ,ఒకటి కస్తూరిబా,22ఎంపీ పాఠశాలలు ఉన్నాయిఅన్నారు కానీ విద్యార్థులు లేని కారణంగా కొన్ని పాఠశాల లను అదే గ్రామం లో మేడ్జ్ చేసే అవకాశం ఉందని డానికి సర్పంచ్ లు యమ్ పి టీసీ లు సహకరించాలన్నారు.. పాఠశాల నిర్వహించే కార్యక్రమాలలో ప్రోటో కాల్ పాటించడం లేదని దీని పై తగు చర్యలు తీసుకో వలని యమ్ పి పి అమర్నాధ్ రెడ్డి సూచించారు ఈ కార్య క్రమం లో యమ్ పి డి ఒ. సావిత్రి తాసిల్దార్ సుభద్ర. పంచాయితీ రాజ్ ఏ ఇ గౌస్ ఆర్ డబ్ల్యూ యస్ ఎ ఇ. సుప్రియ సర్పంచులు అది కారులు పాల్గొన్నారు

# ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ 9 నగర మహాసభలను జయప్రదం చేయండి.







**కర్నూలు పల్లె వెలుగు** .....కర్నూలు జిల్లా ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (%ూాఉబఎ%) నగర కౌన్సిల్ సమావేశం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో నగర అధ్యక్షులు రాము అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునేప్ప మాట్లాడుతూ జనవరి 23న. తేదీల్లో కర్నూలు. ఎస్ టి యు.భవన్లో జరుగు ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ 9 వ నగర్

మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగంలో ఉన్నటువంటి లక్షలాది ఆటో కార్మికుల కు భద్రత కల్పించడంలో విఫలం చెందారని వారు విమర్శించారు. నూతన రోడ్డు రవాణా చట్టం తీసుకొచ్చి కార్మికులను జైలుకు పంపేటువంటి పరిస్థితి తెచ్చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల బారినపడి చనిపోయిన, వికలాంగులు అయినటువంటి ఆటో కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించడానికి ఆటో రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. నిత్యము పెరుగుతున్నటువంటి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు వలన కార్మికులకు భారం కాకుండా డీజిల్, పెట్రోల్,గ్యాస్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని, అలాగే పెరిగినటువంటి డీజిల్ గెట్ పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గించాలని కార్మికుల అనేక పోరాటాలు చేసినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి,మరి ఎందుకు ఈ రోజు జీవో నెంబర్ 21,31 తీసుకొని వచ్చి ఆటో కార్మికులకు ఫైర్ల రూపంలో పెద్ద ఎత్తున రేట్లు పెంచడం ఎంతవరకు సమంజసమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రైవేట్ ఆటో ఫైనాన్స్ వలన ఆటో కార్మికులు అధిక వడ్డీలు చెల్లించలేక తిరిగి ఫైనాన్సులకి ఆటోలని అమ్ముకుంటున్నారని తక్షణమే ఆటో కార్మికులకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్నటువంటి ఆటో కార్మికుల వ్యతిరేక విధానాలను ఈనెల23 తేదీన ఎస్టియు. భవన్ లో జరుగు ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నగర.9 వ మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరుగుతుందని,అందుకే కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి ఆటో కార్మికులు పెద్ద ఎత్తున ఈ మహాసభలు విజయవంతం చేయడానికి ప్రతి కార్మికుడు క ృషి చేయాలని. వారు పిలుపునిచ్చారు. ఈ ,, ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు బి. వెంకటేష్ జి. చంద్రశేఖర్. ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఆర్ క ృషా?రెడ్డి సహాయ కార్యదర్శి నాగరాజ్. స్వాములు శీను నాయక్ రఘు తదితరులు పాల్గొన్నారు

## దైవ భక్తికి ప్రతీక ఇస్తే మా.... మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి,




**ఆత్మకూరు జనవరి 9 పల్లె వెలుగు** ప్రతి ఒక్కరిని చెడు మార్గాల నుంచి తప్పించి అల్లా మార్గంలో నడిపించి దైవ భక్తుని పెంపొందించేందుకు ఉమామి తబ్లిగీ ఇస్తే మా ప్రతీకగా నిలుస్తుందని టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు, ఆత్మకూరు పట్టణ చివరిలో ఏర్పాటు చేసిన ఉమామి తబ్లిగి ఇస్తే మాను గురువారం బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సందర్శించి ఇస్తే మాలో పాల్గొన్నారు ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు, భారీ ఎత్తున ఇస్తే మా జరిగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వసతులు ఏర్పాటు చేసి నిధులు కేటాయించి ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని శాఖల అధికారులకు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, అనంతరం బైరెడ్డి మాట్లాడుతూ ముస్లింలు అల్లా మార్గాన్ని వీడి చెడు మార్గంలో నడిపిస్తూ అల్లా పట్ల భయం భక్తి లేకుండా ఇష్టానుసారంగా మద్యానికి బానిసలై నమాజ్ కూడా చదివే స్థితిలో లేరని అల్లా ఆత్మకూర్ ప్రాంత ప్రజలు క్షేమం కోసం ఇస్తే మాను ఏర్పాటు చేశారని ఇస్తే మా ద్వారా అల్లా మత పెద్దల ద్వారా బోధనలు చేశారన్నారు, ఇస్తే మాలో చూపించిన అల్లా మార్గంలో ప్రతి ముస్లిం నడవాలని దేవుడు పట్ల భయము భక్తి కలిగి ఉండి తల్లిదండ్రులను పూజిస్తూ సమాజంలో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు, అన్ని మతాలను గౌరవిస్తూ సన్మార్గమై అల్లా మార్గంలో నడవాలని కోరారు, ఇలాంటి దైవ కార్యక్రమాలు మన ప్రాంతంలో జరగడం సంతోషకరమని అన్నారు,

# కోడి పందేలను, జూద క్రీడలను అడ్డుకోండి..

**సంక్రాంతి పేరిట జంతుహింస జరుగకుండ చూడాలి..**

**హైకోర్టు ఉత్తర్వులు కఛితేంగా అందరూ పాటించాలి..**

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**



**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 9 పల్లె వెలుగు** : సంక్రాంతి సంబరాల పేరిట కోడిపందేలు, జంతుహింస జరుగకుండా నియంత్రణా చర్యలు చేపట్టాలని హైకోర్టు ఉత్తర్వులు మేరకు జిల్లాలో రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం, స్వఛరేధ సంస్థల ప్రతినిదులతో కూడిన జాయింట్ యాక్షన్ కమిటీలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు. సంక్రాంతి సంబరాల పేరిట కోడిపందేలు, జూదాలు జరుగకుండా చూసేందుకు జిల్లాలో అన్ని మండలాల్లో 28 సంయుక్త తనిఖీ బ ృందాలను ఏర్పాటు చేశారు. ఈ బ ృందాలు గట్టినిఘాతో తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. ఈ కమిటీల్లో ఆయా మండల తహశీల్దారు, ఎస్ హెచ్ఓ, ఎన్ జివో ప్రతినిధి, ఇద్దరు కానిస్టేబుల్స్, ఇద్దరు వీడియో గ్రాఫర్లతో కూడిన బ ృందాలను ఏర్పాటు చేశారు. కోడిపందేలు, బెట్టింగులు, జూదాలు తదితర సామాజిక దురాచారాల నియంత్రణకు ఈ కమిటీలు పనిచేస్తాయి. అదే విధంగా

ఈ సమన్వయ కమిటీలు ప్రజల్లో కోడిపందేలు నియంత్రణపై అవగాహన కల్పిస్తారు. కోడిపందేలతోపాటు ఇతర నిషిద్ధ ఆటలను ఆడటాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదన్నారు. కోడిపందేలు నిషేదంపై గ్రామాల్లో టాం టాం వేయడం, మైక్ ప్రచారం, తదితర విస్త ృత ప్రచారం చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదే విధంగా సంయుక్త తనిఖీ బ ృందాలు నిర్వర్తించాల్సిన విధి విధానాలను ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన రద్దు




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన రద్దైంది. ఈ నెల 14న ఢిల్లీకి వెళుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన మూడు రోజులు కొనసాగనుంది. ఈ నెల 14, 15, 16 తేదీల్లో ఆయన దేశ రాజధానిలో పర్యటిస్తున్నారు. 15న ఢిల్లీలో జరిగే ఏఐసీసీ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరవుతున్నారు. అయితే, ఈ నెల 17న ఆయన ఢిల్లీ నుంచి నేరుగా సింగపూర్ వెళ్లనున్నారు. ఆయన రెండు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటిస్తారు. ఆ తర్వాత 19న సింగపూర్ నుంచి దావోస్ వెళ్లనున్నారు. 23వ తేదీ వరకు దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది.

# సూచనలిస్తున్న జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా,





## ట్రాఫిక్ అంతరాయం లేకుండా అప్రమత్తంగా ఉండండి... జిల్లా ఎస్పీ, భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా, ఇస్తే మా చివరి రోజు ట్రాఫిక్ పై ప్రత్యేక చర్యలు,

**ఆత్మకూరు జనవరి 9 పల్లె వెలుగు** ఆత్మకూరు పట్టణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో మూడు రోజులపాటు జరిగిన ఇస్తే మా వేడుకలలో చివరి రోజు ఎస్పీ సందర్శించి భద్రత ఏర్పాట్లను పరిశీలించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు, గురువారం ఇస్తే మా చివరి రోజు ఇష్టమా జరుగుతున్న ప్రాంతంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించి ఇస్తే మా ముగియడంతో స్వయంగా ఎస్పీ ట్రాఫిక్ ను క్లియర్ చేస్తూ అధికారులకు దిశ నిర్దేశ కాలను చేశారు, ఇస్తే మా ప్రాంతం షాది ఖానా గీత భవన్ హోటల్ విద్యుత్ కార్యాలయం సిద్ధపల్లె క్రాస్ రోడ్ నంద్యాల టర్నింగ్ కొత్తగా నిరూపిస్తున్న హైవే ఫోర్ లైన్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో ఎస్పీ పర్యటించి స్వయంగా ట్రాఫిక్ ను క్లియర్ చేశారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సభస్థలి నుంచి నమాజ్ చేసిన అనంతరం ముస్లిం సోదరులు ఒకేసారి బయటకే వచ్చే అవకాశం ఉన్నందున బయటకు వచ్చి దారి వద్ద అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు, పార్కింగ్ ప్రాంతంలో వాహనాలను క్రమ పద్ధతిలో పంపిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలన్నారు, ఆర్టీసీ సిబ్బందితో మాట్లాడి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులు వరుస క్రమంలో పంపించాలన్నారు, కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాలు ద్వారా పరిశీలిస్తూ అంతరాయం కలిగిన వెంటనే అధికారులకు మ్యాన్ ప్యాక్ ద్వారా సమాచార ఇవ్వాలన్నారు, బందోబస్తుకు వచ్చిన సిబ్బంది ఇస్తే మాకు వచ్చిన ప్రతి ఒక్కరు వెళ్లే వరకు విధుల్లోనే కొనసాగాలన్నారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ విధుల్లో ఉన్న పోలీసులకు పలు సూచనలు చేశారు, ఈయన వెంట డిఎస్పి రామంజి నాయక్, సిఐలు ఎస్ఐలు ఉన్నారు,

# కర్నూలు మండల పరిషత్తు కార్యాలయము నందలి రికార్డ్సును తనిఖీ



**కర్నూలు పల్లె వెలుగు** ... గురువారం జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారి జి.నాసరా రెడ్డి , 2023-24 సంవత్సరం వార్షిక తనిఖీలో భాగంగా, కర్నూలు మండల పరిషత్తు కార్యాలయము నందలి రికార్డ్సును వారి సిబ్బంది సహాయంతో తనిఖీ నిర్వహించి, రికార్డ్సు నిర్వహణ గురించి మండల పరిషత్తు సిబ్బందికి వివిధ సూచనలు చేయడంతోపాటు, గ్రామ పంచాయతీలలో చేతి పంపుల నిర్వహణకు సమబందించిన పిర్యాదుల స్వీకరణకు గ్రామ పంచాయతీ కార్యాలయాలో, మండల పరిషత్తు కార్యాలయం సంబందిత సిబ్బంది యొక్క చరవాణి నెంబరును ప్రదర్శించవలసినదిగా సూచించడడమైనది. ఈ కార్యక్రమములో మండల పరిషత్తు అభివ ృద్ధి అధికారి జి.రఘునాథ్, పరిపాలన అధికారి జి.వి.చంద్రశేఖర రెడ్డి మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.



# పశువుల హింస, వధ, అక్రమ తరలింపు అండర్ సెక్షన్ 38/1978, సెక్షన్ 59/1960 ప్రకారం నేరం.





## - జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప- చీఫ్ బ్యూరో జనవరి,9: పల్లె వెలుగు** ఎవరైనా పశువులను హింసించినను, బహిరంగ ప్రదేశంలో వధ చేసినను, అక్రమంగా తరలించినను అండర్ సెక్షన్ 38/1978, సెక్షన్ 59/1960 ప్రకారం తట్టబద్ధంగా చర్యలు తీసుకోవడానికి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు.

గురువారం స్థానిక కలెక్టరేటులోని బోర్డు మీటింగ్ హాలులో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతువులపై క్రూరత్వాన్ని నిరోధించడం ( ప్రివెంటేషన్ ఆఫ్ క్రూసిల్టి టు అనిమల్స్) సంబంధిత అధికారులతో సమావేశం జరిగింది.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఎవరైనా పశువులను హింసించినను, బహిరంగ ప్రదేశంలో వధ చేసినను, అక్రమంగా తరలించినను అండర్ సెక్షన్ 38/1978, సెక్షన్ 59/1960 ప్రకారంతట్టబద్ధంగా చర్యలు తీసుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రంలోనూ ప్రివెంటేషన్ ఆఫ్ క్రూసిల్టి టు అనిమల్స్ యొక్క సొసైటీని ఏర్పాటు చేయవలసిందిగా ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారని అన్నారు. కడప జిల్లాలో 2017 సంవత్సరంలో సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని సొసైటీ నందు 14 మంది అఫీషియల్ మెంబర్స్ మరియు 5 మంది పశు సంరక్షణ పౌరులను సభ్యులుగా నియమించబడ్డారన్నారు. జిల్లా లోని ఎస్ పి సి ఏ వారు మన రాష్ట్రంలోని అనిమల్ వెలేర్ బోర్డు మరియు స్థానిక వెలేర్ ఆర్గనైజేషన్ సున్నితంగా పనిచేయడానికి దోహదం చేస్తుందన్నారు. అందుకుగాను చట్టబద్ధమైన చర్యలు కు దోహదపడుతుందన్నారు. ఈ సొసైటీ కి పూర్తి హక్కులు చట్టబద్ధంగా కలవని అన్నారు. సొసైటీ ముఖ్య ఉద్దేశం అనాధ పశువులకు వసతి వాటి యొక్క ఆరోగ్యం సంరక్షణ కూడా చూడడం అన్నారు. సొసైటీ యొక్క కర్తవ్యం అన్ని గోశాలలను పర్యవేక్షించడం మరియు పశువుల ఆరోగ్యానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వ్యక్తి అయినా ప్రోద్భలంతో గాని, జంతువుల యజమాని గాని, పశువులు/ జంతువులను హింసించిన గాని, అబద్ధం గా చర్యలు తీసుకోబడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అనిమల్ వెలేర్ బోర్డు ఎక్విప్మెంట్ కమిటీ వారు 11-7-2022న విద్యాశాఖ వారితో కైండ్ నెస్ క్లబ్బు ఏర్పాటు చేయమని తెలిపి ఉన్నారని అన్నారు. అనిమల్ వెలేర్ బోర్డు వారు పాఠశాల పిల్లలకు గాను ఐదవ తరగతి నుండి 8వ తరగతి వారికి మిషన్ కోర్స్ మరియు తొమ్మిదో తరగతి నుండి 12 వ తరగతి వారికి అడ్వాన్స్ కోర్సెస్ మీద ఆన్లైన్ శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు కోడిపందాలు జరగకుండా చట్టాలను అమలుకి తీసుకు వచ్చారన్నారు. అయినప్పటికీ కొన్ని ప్రాంతాలలో ఈ పందాలను నిర్వహించడం జరుగుతోందని పందాలను నిషేధం కోసం జిల్లా లోని రెవెన్యూ అధికారులతోనూ, పోలీసు శాఖ వారితోనూ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది తోను కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోడి పందెములు నిర్వహించుట చట్టరీత్యా నేరం, నిర్వహించి నా ప్రోత్సహించిన వారికి అరెస్టు చేయడానికి పూర్తి అధికారం ఉందన్నారు. అక్రమంగా ఆవులను, దూడలను, ఒంటెలను తరలించిన అనిమల్ రూల్ 1978, 2001 ప్రకారం శిక్ష అర్హులు అన్నారు. గోవులను వదచేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రక్షణ మరియు గోవధ యాక్టు 1977 ప్రకారం శిక్ష ఆరుగురు అన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి శారదమ్మ, డీఈఓ మీనాక్షి, తదితర అధికారులు, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు

# ఆళ్లగడ్డ రూరల్ సిఐగా దాది మురళీధర్ రెడ్డి బాధ్యతలు





**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 9 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ రూరల్ సి.ఐ గా దాది మురళీధర్ రెడ్డి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై హరి ప్రసాద్, సర్కిల్ పోలీస్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి ఘనంగా పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందరరేగా ఆయన మీడియాతో తో మాట్లాడుతూ ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ వంతు క ృషి చేస్తామని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. గతంలో తాను ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పనిచేసిన అనుభవం ద ృష్ట్యా ఈ ప్రాంత పరిస్థితులపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందన్నారు. రేపు వైకుంఠ ఏకాదశి పర్వదినం సందరరేగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో భక్తుల రద్దీ ద ృష్ట్యా పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. ప్రతి భక్తునికి శ్రీ నరసింహస్వామి వారి దర్శనం కలుగుతుందన్నారు ముగ్గురు సిఐ లో. మొత్తం 60 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సిఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.

# నాపై పెట్టిన కేసుల గురించి ఏసీబీకి కూడా అర్థమైంది: కేటీఆర్

## ఏసీబీ అధికారులు 82 ప్రశ్నలు వేశారన్న కేటీఆర్ ఈ కేసులో ఎలాంటి విషయమూ లేదని వెల్లడి వంద కేసులు పెట్టినా ఎదుర్కోవడానికి సిద్ధమేనని స్పష్టీకరణ




రాజకీయ కక్షతోనే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఏసీబీకి కూడా అర్థమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఏసీబీ అధికారులు తనను అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగారని... అలా 82 ప్రశ్నలు వేశారన్నారు. ఈ కేసులో ఎలాంటి విషయమూ లేదన్నారు. ఫార్ములా ఈ-రేస్ అనే దానిని తాము తొలిసారి భారత్‌కు తీసుకు వచ్చామన్నారు. ఏసీబీ విచారణ ముగిసిన అనంతరం ఆయన బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లారు.

అక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో... కేసీఆర్ నేతృత్వంలో ఎంతో నిబద్ధతతో, ఎక్కడా అవినీతి లేకుండా పని చేశామన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ హైదరాబాద్‌లో కొనసాగించాలని భావించామని, అనుకున్నది అనుకున్నట్లుగా జరిగితే తెలంగాణకు భవిష్యత్తులో ఈవీ రంగంలో పెట్టుబడులు వస్తాయనే ఉద్దేశంతో పనిచేశామన్నారు. ఫార్ములా ఈ-రేస్ కేసులో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. అవినీతి పనులు తాము చేయబోమని... చేయాల్సిన అవసరం కూడా తమకు లేదన్నారు. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానని స్పష్టం చేశారు. విచారణకు హాజరయ్యేందుకు తనకు ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పానన్నారు. ఇలాంటివి ఇంకో వంద కేసులు పెట్టినా ఎదుర్కోవడానికి తాము సిద్ధమన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా... ఇబ్బందులకు గురి చేసినా ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు.

# సుంకుల పరమేశ్వరి ఆలయంలో చోరీ



**పాములపాడు ,జనవరి 09 పల్లె వెలుగు :** నంద్యాల జిల్లా ఎర్రగుడూరు గ్రామంలో సుంకుల పరమేశ్వరి ఆలయంలో చోరీ తాళాలు పగలగొట్టి హుండిని ఎత్తుకెళ్లిన దుండగులు హుండీని పగలగొట్టి కాళీ హుండీని, అమ్మవారి చీరను సమీపంలోని రాళ్లగుట్టలలో వేసిన దుండగులు హుండిలో సుమారు 25 వేల నుండి 30 వేల మధ్య ఉండచ్చని తెలియజేసిన గ్రామస్తులు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

# పరిశ్రమలతోనే.. జిల్లా ఆర్థిక ప్రగతి..!







## జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, చీఫ్ బ్యూరో జనవరి 9పల్లె వెలుగు** పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కొప్పర్తి పారిశ్రామిక వాడలోని డిక్సన్ ఇండస్ట్రీ మీటింగ్ హాలులో.. జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరిమాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. మరింత విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివ ృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు.



ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివ ృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనతో ఎక్కువ మందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు కూడా సహకరించాలన్నారు.ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడలో మౌలిక వసతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశ్రామికవేత్తలకు సహాయ సహకారాలు అందించాలన్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమల్లో పనిచేసే మహిళా ఉద్యోగుల భద్రత, రవాణా సదుపాయం కోసం సమావేశంలో సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు. అందుకు స్పందించిన కలెక్టర్ ఆర్టీసీ యాజమాన్యంతో మాట్లాడి రోజుకు ఎన్ని సర్వీసులు, ఎక్కడెక్కడ స్టాపింగ్స్ అవసరమో ఆ మేరకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. పారిశ్రామిక వాడలో భద్రత కోసం.. భద్రతా ఏజెన్సీతో మాట్లాడుకుని.. ఆయా పరిశ్రమల సమన్వయ సహకారంతో.. 24 గంటల భద్రతా సౌకర్యాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. ఇండస్ట్రీల ప్రమోషన్ లో భాగంగా ఎదురయ్యే సమస్యలు, పెండింగ్ అప్రూవల్ కు గల కారణాలు తెలుసుకుని.. కారకులపై శాఖాపరమైన చర్యలు తీయకుంటామని హెచ్చరించారు.

పారిశ్రామిక అభివ ృద్ధి పాలసీ (ఐ.డి.పి.) 2023-27 ద్వారా ఎస్సి, ఎస్టీ, బీసీ కేటగిరీకి సంబంధించి రెండు పరిశ్రమల యూనిట్లకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీ కింద మంజూరైన రాయితీ వివరాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. పారిశ్రామిక అభివ ృద్ధి పాలసీ 2023 -27 ప్రకారం బడుగు వికాసం ఎస్సీ, ఎస్టీ క్యాటగిరీకి సంబంధించి ఇప్పటికే ఆమోదం తెలిపిన ట్రాన్స్పోర్ట్ వెహికలకు సంబంధించి తనిఖీ చేపట్టిన వివరాలను డిటివో తెలియజేసారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.అంతకుముందు.. కొప్పర్తి పారిశ్రామిక వాడలోని అన్ని క్లస్టర్లలో నిర్వహణలో, ఏర్పాటు కానున్న వివిధ పరిశ్రమల యూనిట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే నూతనంగా అధునాతన వసతులతో నిర్మించిన ఇండస్ట్రియల్ గెస్ట్ హౌస్ ను, అక్కడి వసతులను జిల్లా కలెక్టర్ క్షుణ?ంగా పరిశీలించారు.ఈ సమావేశంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, డిఆర్ డిఎ పిడి ఆనంద్ నాయక్, ఐపివో ఎల్డిఎం జనార్దనం, డిటిసి డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ శ్రీకాంత్ నాయక్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ క ృష? మూర్తి, ఏపీఐఐసీ ప్రతినిధులు, డిక్కీ, సిక్కి, డీఐఎ జిల్లా కోఆర్డినేటర్లు శివశంకర్, జ్ఞాన ప్రకాష్, బాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ అధికారులు, డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు




# రెవిన్యూ సేవల్లో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యం...

**ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ, రెవిన్యూ సదస్సుల్లో అందిన అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత...**

**విధి నిర్వహణలో సమర్ధతచూపే తహశీల్దార్లకు ర్యాంకింగ్..**

**రెవిన్యూ అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**



**ఏలూరు చీఫ్ బ్యూరో, జనవరి, 9: పల్లె వెలుగు** భూముల రీ సర్వేకు సంబంధించి అర్జీలను ప్రణాళిక బద్ధంగా జనవరి 31వ తేదీలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు.

గురువారం స్ధానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తో కలిసి రెవిన్యూ అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ, భూసేకరణ, రీసర్వే, నిషేధిత భూములు, కోర్టుకేసులు తదితర అంశాలపై రెవిన్యూ అధికారులతో సుదీరంగా సమీక్షించారు.

ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపర్చుకొని శాఖ ప్రతిష్టను పెంచేందుకు బాధ్యతాయుతంగా క ృషిచేయాలన్నారు. పనితీరు కనపరిచే తహశీల్దార్లకు ర్యాంకింగ్ ఇస్తామని, ఉత్తమ తహశీల్దార్లను సత్కరిస్తామన్నారు. ఎలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. రెవిన్యూ సేవల్లో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ, భూసేకరణ అంశాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వచ్చిన అర్జీల పరిష్కారానికి సంబంధించి అర్జీదారుడు తెలుపుకునే వారిపట్ల మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యను శ్రద్ధగా విని ఆ అర్జీని సామరస్యంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యాన్ని సహించేదిలేదని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ లో




అందిన పిర్యాదులును ఎటువంటి పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ ఉండేందుకు ఎంతమాత్రం వీలులేదని స్పష్టం చేశారు. గ్రామ రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి, ఈవిషయంలో అర్జీ పరిష్కారంలో దీరకాలిక సమయం తీసుకోకుండా సత్వరచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఫ్రీహెూల్డ్ భూములు, 22ఎ నిషేధిత జాబితాలోని భూములకు సంబంధించి ప్రభుత్వం నిర్ధేశించిన ప్రోఫార్మా ప్రకారం ఖచ్చితమైన సమాచారంతో నివేదిక సమర్పించాలని ఆమేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్ధలాలనుగుర్తించి పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి తదితర శాఖల సమన్వయంతో ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ కాలనీలను పరిశీలించి ఖాళీ స్ధలాల వివరాలను నెలాఖరులోపు సమర్పించాలన్నారు.

జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ భూ రీస్వే, రెవిన్యూ సదస్సుల్లో అందిన అర్జీల పరిష్కారం, ఫీ హెూల్డ్ అసైన్డ్ భూములు, ఎలియేషన్ కేసులు, కోర్టుకేసులు, మ్యూటేషన్స్, ఆర్ఓఆర్ అప్పీలు, రివిజన్ పిటీషన్స్ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో వివిధ సమస్యల పరిష్కారం కోసం 6,453 అర్జీలు రాగా వాటిలో ఇప్పటికే 3,312 అర్జీలు పరిష్కరించడం జరిగిందన్నారు. మిగిలినవి ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోగా నూరుశాతం అర్జీలు పరష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రెవిన్యూ సదస్సులను సమర్ధవంతంగా నిర్వహించిన రెవిన్యూ అధికారులను ఆమె అభినందించారు.

రెవిన్యూకు సంబంధించి వివిధ అంశాల్లో ప్రతిభ కనబరచిన తహసిల్దార్లకు ర్యాంకింగ్ లు..

గత నవంబరులో జరిగిన రెవిన్యూ అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పేర్కొన్న విధంగా రెవిన్యూకు సంబంధించి వివిధ అంశాల్లో ప్రతిభ కనబరచినవారికి ర్యాంకింగ్ లను ప్రకటించారు. ఇందులో మొదటి ర్యాంక్ భీమడోలు తహశీల్దారు రమాదేవి, మొదటి ర్యాంకును సాధించగా చింతలపూడి, పెదపాడు మండల తహశీల్దార్లు ప్రమద్వార, క ృష?జ్యోతి ద్వితీయ, త ృతీయ ర్యాంకులను సాధించారు. ఈ సందర్బంగా మొదటి ర్యాంకు సాధించిన భీమడోలు తహశీల్దారు బి. రమాదేవికి బెస్ట్ ఫెర్ ఫారార్మేంగ్ మెమెంటో అందించి శాలువతో కలెక్టర్ వెట్రిసెల్వి సత్కరించారు.

సమావేశంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డిఓలు అచ్యుత అంబరీష్, ఎం.వి. రమణ, సర్వే ఎడి ఎస్ హెచ్ యండి అన్సారీ, పౌర సరఫరాల సంస్ధ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి, డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్.ఎస్. రాజు, జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.





# అల్లా మాఫ్ కరో.... అంటూ కన్నీటి దుఆ,





**ప్రతి ముస్లిం కుటుంబం పై అల్లా దయవుంచి కాపాడాలంటూ దుఆ, యువతను సన్మార్గంలో నడిపించాలంటూ దుఆ, సమస్యల నుంచి ప్రతి కుటుంబాన్ని విడిపించాలంటూ దుఆ, దూఆలో పాల్గొన్నత దాదాపు 5 లక్షల మంది ముస్లింలు,**

**ఆత్మకూరు జనవరి 9 పల్లె వెలుగు**

అల్లా ని శరణు కోరుతున్నాము సమస్యల నుంచి విముక్తి కలిగించు ఆందోళన, దుఃఖం, బలహీనత, సోమరితనం, పిసినారితనం, అప్పుల భారం, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల నుంచి విముక్తి కలిగించి అల్లా మాఫ్కరో అంటూ మత పెద్దలు ముస్లిములు సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నీటి దు ఆ చేశారు, ఆత్మకూరు పట్టణంలో ఎంతో ఆరాటేంగా మూడు రోజుల పాటు నిర్వహించిన ఇస్తే మా వేడుకల్లో చివరి రోజైన గురువారం ఢిల్లీ, హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మత పెద్దలు దుఆ నిర్వహించగా దాదాపు 5 లక్షల మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు, ప్రతి ముస్లిం కుటుంబాన్ని సమస్యల నుంచి విముక్తి కలిగించి ఆర్థిక ఇబ్బందులు వివాహ వయసుకు వచ్చిన బిడ్డలకు వివాహం ఆర్థిక ఇబ్బందులు కుటుంబ సమస్యలు తొలగిస్తూ ప్రతిరోజు ధైర్యంగా నమాజ్ చేసుకునే విధంగా కరుణ కురిపించాలంటూ దూ ఆలో అల్లాను వేడుకున్నారు, అల్లా పట్ల భయము భక్తి వీడి మత్తుకు బానిసలై చెడు మార్గంలో నడుస్తున్న యువతను సన్మార్గంలో నడిపించి అల్లా సన్నిధికి వచ్చేలా అల్లా నీవు చూడాలంటూ మత పెద్దలు దుఆ చేశారు, మూడు రోజులపాటు ఇస్తే మాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాపాడినందుకు కరుణ చూపించావు, ఎక్కడ ఇస్తే మాలు జరిగిన నీ దయను ఉంచాలంటూదుఆ చేశారు, ఇస్తే మాకు హాజరైన ముస్లిం సోదరులంతా దాదాపు గంట పాటు జరిగిన దువాలో మత పెద్దలతో ఏకీభవిస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నీటితో దు ఆ చేసి ఆధ్యాత్మిక తన్మయంలో మునిగి పోయారు

# ఆళ్లగడ్డలో రోటరీ ఇన్నర్ వీల్ క్లబ్ డే వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 9 పల్లె వెలుగు**

ఆళ్లగడ్డ పట్టణంలోని రోటరీ క్లబ్ లో రోటరీ ఇన్నర్ వీల్ క్లబ్ డే సందరరేగా గురువారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఇన్నర్ వీల్ సభ్యులకు ఆటల పోటీలను నిర్వహించి విజేతలైన సభ్యులకు బహుమతులను అందజేశారు. పేద మహిళలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, శ్రీదేవి, కవితా సుజాత ఉమా విజయ అనురాధ, సరోజ తదితరులు పాల్గొన్నారు.





# ప్రధానమంత్రి సూర్యగ్రహ యోజన పథకంపై జిల్లాలో విస్తృత ప్రచారం చేయాలి:





**జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 9.పల్లె వెలుగు**

ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై ప్రజలలో విస్త ృత ప్రచారం చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు

గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వెండర్స్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు, రెసిడెన్షియల్ కాలనీ అసోసియేషన్ సభ్యులుకు, ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలు పై అవగాహన సమావేశమును నిర్వహించారు. రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవాలని విద్యుత్ బిల్లులను తగ్గించుకోవాలని అన్నారు. పథకం యొక్క ఆవశ్యకతను రాయితీలపై సభ్యులకు వివరించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై జిల్లాలో విస్త ృత ప్రచారం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, అపార్ట్మెంట్లు, జనసంచారం ఉన్న బహిరంగ ప్రదేశాలలో కరపత్రాలను బ్యానర్లను, డిస్ప్లే చేసి అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా ప్రచారం మాధ్యమాల్లో సోషల్ మీడియా ద్వారా ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా ప్రజలకు తక్కువ ఖర్చుతో విద్యుత్ వినియోగం జరుగుతుందని తెలపాలన్నారు. ప్యానల్ సరఫరాకు సంబంధించి జిల్లాలో ఉన్న ఆథరైజ్డ్ డీలర్లుకు మాత్రమే అవకాశాలు ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో అనాథరైజ్డ్ డీలర్స్ ఉంటే విచారణ జరిపి వారిపై కేసులు నమోదు చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. ఇటీవల కొందరు సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తామని గ ృహ యజమానుల దగ్గర డబ్బులు తీసుకుని మోసం చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి విద్యుత్ శాఖ సిబ్బందిని మాత్రమే సంప్రదించాలని సూచించారు. పీఎం సూర్య గర్ కు సంబంధించి విద్యుత్ శాఖ కార్యాలయాల్లో కంట్రోల్ రూము ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్, సమాచారం కోసం వెండర్స్ సమాచారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ కి వచ్చిన ప్రతి కాల్ నీ రికార్డ్ చేసి రిజిస్టర్లో నమోదు చేయాలని అన్నారు. ఫేక్ వండర్స్ అనిపించినయెడల కన్స్యూమర్ మీ మండలంలోని మీ దగ్గరలో ఉన్న విద్యుత్ శాఖ అధికారులు సంప్రదించి వివరాలు లేదా విద్యుత్ పోర్టల్లో పొందుపరిచిన వెండర్స్ వివరాలను సరిచూసుకోవాలని అసోసియేషన్ సభ్యులకు తెలిపారు. సంబంధిత మండలాల ఎ డి ఈ లు, ఏ ఈ లు, ఇంటింటికి వెళ్లి కన్స్యూమర్లను గుర్తించి వారికి అవగాహన కల్పించాలని, సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవడం వల్ల వారికి కలిగే రాయితీలు పై కన్స్యమర్లకు అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ టి.కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో వివిధ వెండర్స్ ఏర్పాటు చేసిన సోలార్ పరికరాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.

ఈ అవగాహన సదస్సులో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ రఘునాథబాబు, ఈఈ లు వెంకటేశ్వరరావు, నరసింహమూర్తి, మధు కుమార్, ఏడి ఇలు, ఏఈలు, ప్యానల్ సప్లయర్స్, అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




# ఆర్య వైశ్య, సంఘం వాసవీ క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**బేతంచెర్ల జనవరి 9( పల్లె వెలుగు**

బేతంచెర్ల ఆర్య వైశ్య సంఘం, వాసవీ క్లబ్ మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో 11/1/2025 శనివారం నాడు బేతంచెర్ల మహిళలకు ముగ్గుల పోటీలనుస్థానిక పట్టణంలోగల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ( అమ్మవారి శాల )వెనుక భాగాన ఉన్న షెడ్డులో ముగ్గుల పోటీలు నిర్వహింతురని నిర్వాహక కమిటి వారు తెలిపారు.ముగ్గుల పోటీలో మొదటి ప్రైజ్ గెలుచుకున్న ఒక్కరికి గుండా మోహన్ రావు డబుల్ కాట్ (4%శ

%6) ను, 2వ బహుమతిని గుండా మహా నందయ్య సోఫా ను, 3 వ బహుమతి గెలిచిన ఒక విజేతకు పెసల శ్రీధర్ డ్రెస్సింగ్ టేబుల్ ను,కన్ సోలేషన్ బహుమతులు ముగ్గురుకి,గుండా ఉషారాణి అనుముల విజయలక్ష్మి మరియు ఇటికెల నాగ జ్యోతి, అలాగే 9 సంవత్సరములనుండి 13 సంవత్సరాములవయస్సు ఉన్న పిల్లలకు, పాల్గొన్న వారిలో 20 మందికి మాత్రమే కందగడ్డల పుల్లయ్య శెట్టి బహుమతి ప్రధాత గా,ఆందరూ ఆహ్వానితులే కేవలం 60 మందికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు.పూర్తివివరములకు అనుముల విజయలక్ష్మి 9441104758,ఆర్వేటి ఇందుమతి9398951782,గుండా ఉమాదేవి -9441586451,మారం శ్రీవిద్య -9966699233,శ్రీ రామ నాగమణి -9441936637 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి పూర్తి సమావేశం తెలుసుకొన వచ్చునని తెలిపారు.పోటీలో పాల్గొన్న వారందరికి బేతంచెర్ల మండల ఆర్య వైశ్య సంఘం వారు బహుమతి ప్రధాతలు అని నిర్వాహక కమిటి సభ్యులు తెలిపారు.



# పరిశ్రమల ప్రతినిధులతో సి ఎస్ ఆర్ ఫండ్స్ పై సమీక్ష సమావేశం పాల్గొన్న :జిల్లా కలెక్టర్





**భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 9పల్లె వెలుగు**

జిల్లా అభివ ృద్ధికి పారిశ్రామికవేత్తలు సిఎస్ఆర్ ఫండ్స్ అందజేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమై సిఎస్ఆర్ ఫండ్స్ పై సమీక్షించారు. పరిశ్రమల అధినేతలు ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలో వివిధ అభివ ృద్ధి పనులు చేపట్టేందుకు రెండు శాతం నిధులను తప్పనిసరిగా అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. ఒకటి, రెండు పరిశ్రమలు మాత్రమే ఫండ్స్ అందజేస్తున్నాయని, మిగతా పరిశ్రమలు సి ఎస్ ఆర్ నిధులను అందజేయకుండా, వారు కొన్ని పనులు సొంతంగా చేసినట్లు చెప్పడం సరైనది కాదన్నారు. సి ఎస్ ఆర్ ఫండ్ ను జిల్లా యంత్రాంగానికి అందజేస్తే గుర్తించిన అత్యవసర పనులకు వినియోగించడం జరుగుతుందని సూచించారు. జిల్లాలో వసతి గ ృహాల వసతుల మెరుగుదలకు కొన్ని పనులను చేపట్టడం జరిగిందని, మరిన్ని సౌకర్యాలు ఏర్పాటుకు నిధుల అవసరమని, అలాగే ప్రజోపయోగ పనులకు నిధులను ఖర్చు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీ ఆర్థిక అభివ ృద్ధి తో పాటు, పరిసరాల్లో ఉన్న ప్రజలు సంక్షేమం కూడా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని ఈ సందఠరేగా గుర్తు చేశారు. సామాజిక బాధ్యతను గుర్తురేగి మీ భాగస్వామ్యంగా సి ఎస్ ఆర్ నిధులను వెంటనే అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, సిపిఓ శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ వెంకటేశ్వర్లు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు జగదీష్ మెరైన్స్, సూర్య అక్విడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, దేవి సీ ఫుడ్స్, ఆనంద ఫుడ్స్, గోదావరి మెగా ఫుడ్ పార్క్, మల్లికార్జున కెమికల్స్, ఖాదర్ ఎక్స్పోర్ట్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ సీఐ.. మురళీధర్ రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 9 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ రూరల్ సీ.ఐ. గా గురువారం పదవి బాధ్యతలు చేపట్టిన దాది మురళీధర్ రెడ్డి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కూడా సీఐ మురళీధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి రూరల్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు చక్కని క ృషి చేయాలని సూచించారు. ఎలాంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా చూడాలని ఫ్రెండ్లీ పోలీసింగ్ గా ఉండాలని సిఐ మురళీధర్ రెడ్డిని కోరారు.

# పసిపిల్లలపై బ్యాడ్ టచ్ జరిగితే తీసుకోవాల్సిన చర్యలపై ఆడియో , వీడియో సి.డి ని ఆవిష్కరణ




**కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్**

**లైంగిక దాడులను అరికట్టడమే లక్ష్యం.**

**నేరాల నివారణే లక్ష్యం.**

**ఎవరైనా లైంగిక నేరాలకు పాల్పడితే వెంటనే డయల్ 100 కు గాని, డయల్ 112 కు గాని పిర్యాదు చేయండి.**

**మిడియా వారికి , జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన... జిల్లా ఎస్పీ .**

**కర్నూలు పల్లె వెలుగు....**లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే అవగాహన కు ఆడియో, విడియో సిడి ని విడుదల చేశామని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్బగా జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో బ్యాడ్ టచ్ జరిగితే తీసుకోవాల్సిన చర్యల పై ఆడియో , వీడియో సి.డి ని జిల్లా ఎస్పీ ఆవిష్కరణ చేశారు.

ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ....

చాలా చోట్ల చిన్న పిల్లల పై లైంగిక దాడులు జరుగుతున్నాయన్నారు.

పసిపిల్లలు బాడ్ టచ్ జరిగినప్పుడు సమాజానికి భయపడి , తల్లితండ్రులకు చెబితే వారు తిడితారేమో అని, చదువుమానిపిస్తారెమో అని భయపడకుండా %ఙ×ూా% 100 కు గాని, డయల్ 112 కు గాని పిర్యాదు చేయాలన్నారు.

టీనేజ్ పిల్లలు ఇంట్లో చెబితే చదువు తల్లిదండ్రులు మాన్పిస్తారెమో అని భయపడి చెప్పడంలేదన్నారు.

ధైర్యంగా తల్లిదండ్రులకు గాని, టీచర్లకు గాని, పోలీసులకు గాని తెలియజేయాలన్నారు. పోలీసులకు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

బాధితులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. 5 నిమిషాల విడియో ద్వారా చిన్న పిల్లలకు అవగాహన కల్పించేందుకు కర్నూలు పోలీసులు చర్యలు చేపట్టారన్నారు. పాఠశాలలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , మహిళల పై నేరాలు, సైబర్ నేరాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.






మీడియా వారు కూడా తమ వంతుగా పోలీసులకు సహాకారం అందించాలన్నారు. ఈ బ్యాడ్ టచ్ విడియోను మీడియా లో బాగా పబ్లిసిటి వచ్చే విధంగా చూడాలన్నారు. చిన్న పిల్లల కు అవగాహన కల్పించాలన్నారు.

మిడియా వారికి , జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమం లో ముఖ్యపాత్ర వహించి క ృషి చేసిన కోడుమూరు సిఐ తబ్రేజ్ , సంగీత దర్శకులు ఫయూమ్ , గాయకుడు కరీముల్లా, డ్యాన్సర్స్, నటీనటులు, పోలీసులు, విద్యార్దులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మన్ జి. హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్,

, కర్నూలు పట్టణ సిఐలు , ఎస్సైలు , మహిళా పియస్ సిబ్బంది, పాల్గొన్నారు.


# తిరుపతి ఘటన నా మనసును కలచివేసింది..



- శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో ఎలాంటి అపశ్రుతీ జరక్కూడదు..
- తిరుమలను పవిత్రమైన దివ్యక్షేత్రంగా ఎప్పుడూ నిలబెట్టాలన్నదే నా తపన
- తిరుమల పవిత్రతను కాపాడే బాధ్యత నాది
- భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సరైన నిర?యాలు
- ఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం
- కాంట్రాక్టు ఉద్యోగాలూ ఇచ్చి అన్నివిధాలా ఆదుకుంటాం
- తిరుమల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉంది
- మీడియాతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు

**తిరుపతి, చీఫ్ బ్యూరో జనవరి 9: పల్లె వెలుగు** తిరుపతి సంఘటన చాలా బాధాకరమైన ఘటన అని.. ఇది మనసును కలచివేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం టీటీడీ పరిపాలన భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎప్పుడూ మనసా వాచా ఎలాంటి అపశ్రుతీ జరక్కూడదు.. పవిత్రమైన దివ్యక్షేత్రంగా ఎప్పుడూ నిలబెట్టాలన్నదే తన తాపత్రయమని.. ఓ భక్తునిగా, ముఖ్యమంత్రిగా తిరుమల దివ్యక్షేత్ర పవిత్రతను కాపాడే బాధ్యతను ఎప్పుడూ తీసుకుంటున్నానని.. ఇకపైనా తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. సంఘటన స్థలాన్ని చాలా నిశితంగా పరిశీలించి, ఆసుపత్రికి వెళ్లి అందరితోనూ మాట్లాడానని.. కొందరు తమ కుటుంబ సభ్యుల్ని, బంధువుల్ని, గ్రామస్థుల్ని పోగొట్టుకున్నవారు ఉన్నారని.. వారితోనూ మాట్లాడినట్లు తెలిపారు. అనంతరం కార్యాలయంలో సమీక్షించామని, అన్ని కోణాల్లోనూ సమాచారం ఉంటే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సరైన నిర?యాలు తీసుకోవాలనేది తన ఉద్దేశమని తెలిపారు. బోర్డు ఛైర్మన్, ఈవో, సభ్యులకు కూడా స్పష్టమైన ఆదేశాలిస్తున్నా. నిర?యాలపై బోర్డులో చర్చించి, వాటిని అమలుచేస్తారు. ఈ పవిత్ర క్షేత్రంలో అసమర్థతతోగానీ, అనాలోచిత చర్యల వల్లగానీ చేసిన పనుల వల్ల పవిత్రత దెబ్బతినే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. తెలిసిచేసినా, తెలియక చేసినా తప్పు తప్పే. అందరం కలిసి ఇక్కడ దేవునికి సేవ చేస్తున్నామనే భావన ఉండాలి. రాజకీయాలు చేయడానికి వీల్లేదు. రాజకీయాలకు అతీతంగా శ్రీ వేంకటేశ్వరునికి సేవచేస్తున్నామనే భావనతో అందరం ముందుకెళ్లాల్సిన అవసరముంది. భక్తుల మనోభావాల గురించి చెబుతూ కొండపై ఉన్నప్పుడు ఎంతసేపైనా క్యూలైన్లలో ఉంటాం. స్వామివారిని తలచుకుంటూ ఆయన లీలలు గుర్తుచేసుకుంటూ దేవుని సేవలో సన్నిధిలో ఉంటాం.. కానీ, తిరుపతిలో టోకెన్లు ఇవ్వడం మాకు సరైందని అనిపించడం లేదని భక్తులు చెప్పినట్లు ముఖ్యమంత్రి వివరించారు. జరిగిన సంఘటనపై విచారాన్ని వ్యక్తం చేస్తున్నా.. వైకుంఠ ఏకాదశి.. ద్వాదశి.. రెండు రోజులు పవిత్రమైన రోజులు. అయితే పదిరోజులు చేశారని, ఎందుకు చేశారో తెలీదని, ఆగమ శాస్త్రాలు అనుమతిస్తాయో లేదో తెలీదని ముఖ్యమంత్రి అన్నారు. వేంకటేశ్వర స్వామి వెలసినప్పటి నుంచి ఏ సంప్రదాయాలు పాటిస్తున్నామో ఆ సంప్రదాయాలను ఉల్లంఘించడం కరెక్ట్ కాదనేది నా అభిప్రాయమని తెలిపారు. జరగరాని సంఘటన జరిగినదానికి విచారణను, బాధను, ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అన్ని దేవాలయాలనూ స్ట్రీమ్ లైన్ చేసి ఎక్కడా అపచారమనేది జరక్కుండా అనేక సంస్కరణలు తీసుకొచ్చి.. ప్రసాదాల దగ్గరి నుంచి అన్నింటినీ స్ట్రీమ్‌లైన్ చేస్తున్న సందరరేలో ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని చాలా స్పష్టంగా చెబుతున్నట్లు తెలిపారు.

**ఘటనపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ:** ఘటనలో ఆరుమంది మరణించారని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ. 25



లక్షలు తక్షణమే ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని.. వారి కుటుంబ సభ్యులకు కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని.. వీరికి రూ. 5 లక్షలు చొప్పున సాయమందిస్తామని, 33 మందికి గాయాలయ్యాయని వారికి రూ. 2 లక్షలు చొప్పున సాయమందిస్తామని ప్రకటించారు. బాధలో ఉన్నప్పటికీ స్వామివారి దర్శనం చేసుకోవాలనే సంకల్పం వారిలో ఉందని.. దాన్ని నెరవేర్చేందుకు 35 మందికీ శుక్రవారం ప్రత్యేకంగా వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తామని తెలిపారు. వారికి అవసరమైన సహాయసహకారాలు అందిస్తామన్నారు. డీఎస్పీ రమణ కుమార్ బాధ్యత లేకుండా పనిచేశారని, గోశాల డైరెక్టర్ హరనాథ్‌రెడ్డి కూడా జవాబుదారీతనంతో పనిచేయలేదని వెల్లడైందని.. వీరిని సస్పెండ్ చేస్తున్నామని ప్రకటించారు. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఎస్‌వో శ్రీధర్‌ను తక్షణమే బదిలీ చేస్తున్నామని తెలిపారు. ఘటనపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తున్నామని, వాస్తవాలను అధ్యయనం చేసి, ప్రభుత్వానికి రిపోర్టు ఇస్తారన్నారు. మేనేజ్‌మెంట్, ఎగ్జిక్యూటివ్స్.. ఇంకా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని తెలిపారు. బోర్డు సభ్యులతో సహా ప్రతిఒక్కరూ సేవకులమనే భావనతో దేవుని సేవ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

ఈ పాత్రికేయ సమావేశంలో మంత్రుల బ ృందం రెవెన్యూ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, హోం మినిస్టర్ అనిత, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, జల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు, టిటిడి ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, పలువురు ఎమ్మెల్యేలు, ఎం ఎల్సిలు, టీటీడీ బోర్డు సభ్యులు తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందరరేగా ముగ్గుల పోటీలు.






**పాములపాడు జనవరి 9 పల్లె వెలుగు** సంక్రాంతి పండుగ సందరరేగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మురళీమోహన్ తెలిపారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన పాములపాడులో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం ఆవరణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "సంక్రాంతి ముగ్గుల పోటీలు" నిర్వహించడం జరుగుతుందని బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్ తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ, త ృతీయ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొనే ప్రతి మహిళకు ఓ గిఫ్ట్ ఇవ్వబడునని తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలను గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత చెరువు అయ్యేలా సంక్రాంతి ముగ్గుల పోటీలను జరపటం ఆనవాయితీగా వస్తుందన్నారు . ఇందులో భాగంగానే పాములపాడు మండల కేంద్రంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కావున ముత్యాల ముగ్గుల పోటీలలో పాల్గొను ఆసక్తి కలిగిన మహిళలు వారి పేరును 11వ తేదీ (శనివారం) లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. సెల్ నెంబర్ 8686672818 కాల్ చేసి నమోదు చేసుకోవాలి.

## జన్మదిన సందర్భంగా విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ



**పాములపాడు జనవరి 9 పల్లె వెలుగు** జన్మదిన సందరరేగా విద్యార్థులకు పలకలు పెన్నులు పంపిణీ చేసిన డాక్టర్ టేకూరి నాగేశ్వరావు గురువారం టేకుర్ నాగేశ్వరరావు ద్వితీయ కుమారుడు టేకురి యువ సుబ్బారెడ్డి జన్మదిన వేడుక సందరరేగా ఎలిమెంటరీ స్కూల్లో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వేంపెంట గ్రామ ప్రజలు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## సాంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగ ఎంపీపీ బుడ్డా రెడ్డి యశస్విని





### తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**మహానంది జనవరి 9 పల్లె వెలుగు** సంక్రాంతి పండుగ సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలుస్తుందని మహానంది ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాల వేడుకలో ఆమె పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎంపీపీ మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు తెలుగువారి లోగిల్లు రంగురంగుల ముగ్గులతో ముస్తాబవుతాయన్నారు. సంక్రాంతి పండుగ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది అందమైన రంగుల రంగవల్లులు,గొబ్బెమ్మలు,భోగిమంటలు,గాలిపటాలు,గంగిరెద్దులు విన్యాసాలు,భోగిమంటలు గుర్తుకొస్తాయన్నారు. ఎంఈఓ రామసుబ్బయ్య మాట్లాడుతూ

సనాతన సంప్రదాయాలు వర్తమానానికి,విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహించామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు మాట్లాడుతూ కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేస్తూ విద్యార్థులు ఉత్సాహంగా ఈ వేడుకలలో పాలుపంచుకున్నారు. సంస్క ృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆటపాటలు లేకుండా సంక్రాంతి సంబరాలను ఊహించలేమని అన్నారు. పాఠశాల ఆవరణంలో రంగుల లోగిలిగా మారింది. గంగిరెద్దు అలంకరణ,హరిదాసు వేషధారణ వేసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గాలిపటాలు ఎగిరే వేశారు. గొబ్బెమ్మల ముచ్చట్లు భోగిమంటలు వేసి పల్లె వాతావరణం గుర్తుకు తెచ్చారు. ఆధునికత,శాస్త్రీయ న ృత్యాలతో ఊరు తులుగించారు. చెక్కభజన, కోలాటం,నాటకాలు రక్తి కట్టించాయి. అనంతరం నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల,వైస్ ప్రిన్సిపల్ పీర్ భాష,పాఠశాల ఉపాధ్యాయుడు కృష?మూర్తి,నీలం వెంకటేశ్వర్లు,మౌనిక, శైలజ,శ్రీకళ,అసిఫా భాను,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన :డిప్యూటీ సీఎం

**పవన్ కళ్యాణ్ తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 9 పల్లె వెలుగు** తిరుపతి తొక్కిసలాట ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు నిన్న రాత్రి బైరాగిపట్టెడలోని పద్మావతి పార్కు వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రం వద్ద జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడంతో, ఈరోజు ఆ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రమాదం జరిగిన తీరును, కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. టిటిడిఈఓ శ్యామల రావు వెంకయ్య చౌదరి విఫలమయ్యారని మీరు చేసిన తప్పులకు ప్రభుత్వం నిందలు మోస్తుంది అన్నారు పోలీసులు క్రౌడ్ మేనేజింగ్ చేయడంలో విఫలమవుతున్నారన్నారు తప్పు జరిగింది పూర్తి బాధ్యత తీసుకుంటున్నాం తొక్కిసలాట జరిగినప్పుడు హెల్ప్ చేసిన పోలీసులు ఉన్నారన్నారు అలాగే చోద్యం చూసిన పోలీసులు ఉన్నారని ఆయన అన్నారు పోలీసుల్లో కొందరు కావాలని వ్యవహరించినట్లు బాధితులు చెప్పారు అన్నారు దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఆయన పరామర్శించారు వారందరికీ ధైర్యం చెబుతూ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందన్నారు

# పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి..సీపీఐ

### అర్హులైన ప్రతి లబ్ధిదారులకు 3సెంట్లు ఇవ్వాలి, సిపిఐ తాలూకా కార్యదర్శి ప్రతాప్

**ఆత్మకూరు జనవరి 9 పల్లె వెలుగు** ఆత్మకూర్ పట్టణంలోని అర్హులైన లబ్ధిదారులకు పేదలకు ఇళ్ల స్థలాలు 3సెంట్లు కేటాయించాలి

జనవరి 10వ తేదీన జరిగే రాష్ట్ర వ్యాప్త నిరసన ధర్నాలో భాగంగా ఆర్డీవో కార్యాలయం దగ్గర సీపీఐ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని అర్జీ దారులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు సిపిఐ తాలూకా కార్యదర్శి ప్రతప్.లు.పిలుపునిచ్చారు..గురువారం ఆత్మకూరు సిపిఐ కార్యాలయంలో మహిళా సమైక్య నాయకురాలు స్వాతి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో జూపాడుబంగ్లా పాములపాడు, కొత్తపల్లి మండలంలో అనేకమంది ఇల్లు లేని నిరుపేదలు ఎన్నో సంవత్సరాల నుండి ఇల్లు అద్దెలకి తీసుకొని నివసిస్తున్నారని, అలాంటి వారిని గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయన్నారు. బాణాకచర్ల, గుండాలనట్టు, భానుముక్కలచాభోలు, బన్నూరు, సిద్దేశ్వరం గ్రామాల్లో వందలాదిమంది లబ్ధిదారులు అర్జీలు సమర్పించాలని గ ృహాలు మాజూరు కాకమునుపే వీళ్ళకి స్థలాలు కేటాయించాలని వారి కోరారు.. ఆత్మకుర్ ఆర్ డి ఓ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమం లో నాయకులు రాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు..




## మండలంలో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### గ్రామాల్లో పారిశుధ్యం,తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని




**మహానంది జనవరి 9 పల్లె వెలుగు** మండలంలో అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని అధికారులకు సూచించారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ దౌల ఆధ్వర్యంలో ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని అధ్యక్షతన మహానంది మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు పలు సమస్యలను అధికారుల ద ృష్టికి తీసుకువచ్చారు.ఈ సందరరేగా ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు,అధికారులు పరస్పర సమన్వయంతో మండలం అభివ ృద్ధికి క ృషి చేయాలన్నారు.గ్రామాల్లో పారిశుధ్యం,తాగునీటిపై ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు.గ్రామాల్లో దోమల నివారణకు, ఫాగింగ్ నిర్వహణ, బ్లీచింగ్ చల్లించడం, డ్రైనేజీ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని,రోగాల నియంత్రణకు,అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు.వివిధ శాఖల మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి,ఈవోఆర్డి నాగేంద్రుడు,వివిధ శాఖల మండలాధికారులు,సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు






**నంద్యాల ప్రతినిధి. జనవరి 09 .పల్లె వెలుగు** ):నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ నందు గల సంకల్ప్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సంకల్ప్ పాఠశాలల చైర్మన్ సుధాకర్ సర్ , వారి రమ్యా రెడ్డి , ప్రిన్సిపల్ , బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మొదటగా లక్ష్మీపూజతో కార్యక్రమం ప్రారంభం అయ్యింది. పొంగలి నైవేద్యం సమర్పణ, చిన్నారులకు భోగి పళ్ళు పోయుట.విద్యార్థుల న ృత్యాలు సంక్రాంతి పాటలు, డాన్స్ లు, స్కిట్స్ , గాలి పటాలు ఎగురవేయుట. రంగవల్లుల పోటీలతో పాఠశాల ప్రాంగణమంతా కనువిందు చేసింది. కొందరు చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో అలరించగా మరికొందరు చిన్నారులు పంచకట్టు లో కన్నులు మిరుమిట్లు గొలిపించారు " హరిదాసు" , జంగమదేవర,బుడబుక్కల వేషధారణలో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. సంక్రాంతి మూడు రోజుల పండుగ భోగి, మకర సంక్రాంతి , కనుమ మూడు రోజుల పండుగను తలపిస్తూ సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందోత్సవాలతో ముందస్తు సంక్రాంతి సంబరాలు ముగిశాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పాఠశాల యాజమాన్యం వారు ధన్యవాదములు తెలిపారు.



## భారతివిద్యామందిరం పాఠశాలలో సంక్రాంతి పండుగ ముందస్తు ముగ్గుల పోటీలు



**చాగలమర్రి. జనవరి 09 . పల్లె వెలుగు** :సంక్రాంతి పండగ మందస్తు వేడుకలు పురస్కరించుకొని నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో భారతివిద్యామందిరం పాఠశాలలో పాఠశాల యాజమ్యం ఆధ్వర్యములో ముగ్గుల పోటీలో భాగంగా ముఖ్య అతిథిగా పాఠశాల కమిటి సభ్యులు విచ్చేసి చిన్నారులు వేసిన ముగ్గుల పోటీల ప్రదర్శనను సందర్శించడం జరిగింది.ముగ్గుల అనంతరం అవొపా అధ్యక్షుడు సుంకు రాజేష్ ఆధ్వర్యములో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పాఠశాల అధ్యక్షుడు మదల్లపల్లె సత్యనారాయణ , కార్యదర్శి రాచమడుగు చెంచు సుబ్బారావు గుప్త , సుంకు రాజేష్ , సుంకు సునీత , ఆచార్యులు ప్రసాద్ , కాంతారావు , మాతాజీలు , విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.





## దైవ దర్శనం కోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్



**ఏలూరు చీఫ్ బ్యూరో జనవరి 9 పల్లె వెలుగు** ఏలూరు జిల్లాలో వేంచేసి ఉన్న ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రంలో రానున్న ఏకాదశి పండుగ నేపథ్యంలో ద్వారకాతిరుమల దేవస్థానం వద్ద భద్రతా ఏర్పాట్లు గురించి వచ్చే భక్తుల యొక్క సంఖ్యను గురించి దేవాలయం సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది ముందస్తు ప్రణాళికలను గురించి క్షేత్రస్థాయిలో ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు దేవాలయ సిబ్బందితో కలిసి ప్రణాళికను సిద్ధం చేసినారుఏకాదశి పర్వదిన సందరరేగా భక్తులు వివిధ మార్గాల ద్వారా ద్వారకాతిరుమలకు విచ్చేసే నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు గాని ఆటంకాలు గాని కలగకుండా ఎక్కడెక్కడ క్యూ లైన్ లో ఏర్పాటు చేయాలి, దేవస్థాన ప్రాంగణంలో ఉన్న ప్రాంతాలలో సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి దైవదర్శనానికి వచ్చే ప్రతిభక్తునికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దైవదర్శనం జరిగేలగా సిబ్బందిని ఎక్కడెక్కడ నియమించాలనే విషయాలపై అధికారులకు దశ దిశ ను నిర్దేశించిన జిల్లా ఎస్పీ గారు.



## ఆసీస్ టూర్ నుంచి తిరిగొచ్చిన నితీశ్ రెడ్డికి విశాఖ ఎయిర్ పోర్టులో ఘనస్వాగతం

### ఆస్ట్రేలియా టూర్లో అంచనాలకు మించి రాణించిన నితీశ్ కుమార్ సెంచరీ సహా 289 పరుగులు చేసిన ఆంధ్రా యువకిశోరం బౌలింగ్ లోనూ 5 వికెట్లు తీసిన వైనం




టీమిండియా-ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్ లో తెలుగుతేజం నితీశ్ కుమార్ రెడ్డి అంచనాలకు మించి రాణించిన సంగతి తెలిసిందే. మెల్బోర్న్ టెస్టులో సాధించిన వీరోచిత శతకం (114) నితీశ్ కుమార్ రెడ్డి ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. మొత్తమ్మీద ఈ సిరీస్ లో ఐదు టెస్టుల్లో నితీశ్ 37.25 సగటుతో 298 పరుగులు చేశాడు. ఈ సిరీస్ లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన వారిలో నితీశ్ రెండో స్థానంలో నిలిచాడు. అంతేకాదు, బౌలింగ్ లోనూ 5 వికెట్లు తీశాడు.

ఇక, ఆసీస్ టూర్ నుంచి తిరిగొచ్చిన నితీశ్ కు సొంతగడ్డ విశాఖలో అపూర్వ స్వాగతం లభించింది. ఎయిర్ పోర్టులో నితీశ్ కుమార్ పై అభిమానులు పూలవర్షం కురిపించారు. ప్రత్యేక వాహనంలో ఎక్కిన ఈ డాషింగ్ ఆల్ రౌండర్ ఊరేగింపుగా తన నివాసానికి చేరుకున్నాడు. ఓపెన్ టాప్ జీప్ లో ముందు సీట్లో నితీశ్ కూర్చోగా, వెనుక ఆయన తండ్రి ముత్యాలరెడ్డి ఉన్నారు. నితీశ్ నివాసం గాజువాకలో ఉంది. ఎయిర్ పోర్టు నుంచి గాజువాక వరకు అభిమానులు తీన్ మార్ వాయిద్యాల నడుమ నితీశ్ ను ఊరేగింపుగా తీసుకెళ్లారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959